నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

మన గురుకుల విద్య దేశానికే ఆదర్శం

హైదరాబాద్, సెప్టెంబర్ 5: ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా.. విద్యనేర్పే గురువులకు ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు శుభాకాంక్షలు తెలిపారు. చదువుతోపాటు సంసారాన్ని నేర్పుతూ, రేపటి పౌరులు గా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే గురుతర బాధ్యతను ఉపాధ్యాయులు నిర్వర్తిస్తున్నారని ప్రశంసించారు. 'సమాజాభివృద్ధికి విద్యయే మూలం' అనే మహనీయుల స్ఫూర్తితో ప్రభుత్వం అందిస్తున్న గురుకుల విద్య దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల సంక్షేమం, విద్యాభివృద్ధికోసం ప్రభుత్వం చేపట్టిన కార్యాచరణ సత్ఫలితాలను ఇస్తున్నదని పేర్కొన్నారు.

మంత్రి సబిత శుభాకాంక్షలు

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

హైదరాబాద్ మంగళవారం 6-9-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :29 సంచిక: 29 పేజీలు:6 వెల: రూ.1/-

బ్రిటన్ నూతన ప్రధానిగా ఎన్నికైన లిజ్ ట్రస్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5: బ్రిటన్ నూతన ప్రధానిగా లిజ్ ట్రస్ ఎన్నికయ్యారు. బిట్రన్ ప్రధాని పదవికి జరిగిన ఎన్నికల్లో భారత సంతతికి చెందిన బ్రిటన్ మాజీ ఆర్థిక మంత్రి రిషి సునాక్‌పై విదేశాంగ మంత్రి లిజ్ ట్రస్ గెలుపొందారు. దీంతో ఆమె ఆ దేశ కొత్త ప్రధానిగా బాధ్యతలు చేపట్టనున్నారు. వెస్ట్‌మినిస్టర్‌లోని కాన్ఫరెన్స్ సెంటర్‌లో ఈరోజు సర్ గ్రహం బ్రాడీ ప్రకటన చేశారు. కన్జర్వేటివ్ రేసులో లిజ్ ట్రస్‌కు 81,326 ఓట్లు పోలయ్యాయి. ఇక మన రిషి సునాక్‌కు 60,399 ఓట్లు పడ్డాయి. మొత్తం ఎలక్టరేట్ సంఖ్య 172,437. దీంట్లో 82.6 శాతం మంది ఓటింగ్‌లో పాల్గొన్నారు. 654 బ్యాలెట్ పేపర్లను తిరస్కరించారు. బోరిస్ జాన్సన్ ప్రధాని బాధ్యతల నుంచి తప్పుకోవడంతో.. కన్జర్వేటివ్ పార్టీలో పోటీ జరిగింది. అయితే రిషి సునాక్, లిజ్ ట్రస్ మధ్య చివరి వరకు ఉత్కంఠ పోరు సాగింది. అనూహ్య రీతిలో రిషి సునాక్.. కన్జర్వేటివ్ నేత రేసులో ఓటమి పాలయ్యారు. విజయం సాధించిన లిజ్ ట్రస్ ఇప్పుడు ఆ దేశ ప్రధాని కానున్నారు.

స్వాతంత్ర్య సమర యోధుడు వి.ఒ. చిదంబరమ్ పిళ్ళై జయంతి సందర్భంలో ఆయనకు శ్రద్ధాంజలి ఘటించిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5: స్వాతంత్ర్య సమర యోధుడు శ్రీ వి.ఒ. చిదంబరమ్ పిళ్ళై జయంతి సందర్భం లో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆయన కు శ్రద్ధాంజలి ని సమర్పించారు.

"మహనీయుడు శ్రీ వి.ఒ. చిదంబరమ్ పిళ్ళై జయంతి సందర్భం లో ఆయన కు ఇదే శ్రద్ధాంజలి. స్వాతంత్ర్య పోరాటాని కి ఆయన అందించినటువంటి గొప్ప తోడ్పాటు కు గాను మన దేశ ప్రజలు ఆయన కు రుణపడి ఉన్నారు. ఆర్థిక ప్రగతి కి మరియు స్వయం సమృద్ధి కి ఆయన ఎనలేని ప్రాధాన్యాన్ని కట్టబెట్టారు. ఆయన ఆదర్శాలు మనకు ఈనాటికీ ప్రేరణ ను అందిస్తూనే వస్తున్నాయి." అని పేర్కొన్నారు.

కష్టించి పని చేస్తున్నటువంటి ఉపాధ్యాయులు అందరికీ ఉపాధ్యాయుల దినం సందర్భంలో శుభాకాంక్షలను తెలియజేసిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5:"కష్టించి పని చేస్తూ, తద్వారా యువ విద్యార్థుల లో విద్య యొక్క ఆనందాన్ని వ్యాప్తి చేస్తున్నటువంటి ఉపాధ్యాయులు అందరికీ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఉపాధ్యాయుల దినం నాడు శుభాకాంక్షల ను వ్యక్తం చేశారు. పూర్వ రాష్ట్రపతి డాక్టర్ శ్రీ రాధాకృష్ణన్ జయంతి సందర్భం కావడం తో ఆయన కు శ్రీ నరేంద్ర మోదీ శ్రద్ధాంజలి ఘటించారు.

"కష్టపడి పని చేస్తూ, యువ విద్యార్థుల లో విద్య యొక్క ఆనందాన్ని వ్యాప్తి చేస్తున్నటువంటి ఉపాధ్యాయులు అందరికి ఇవే ఛువజీఇష్ట్రపతీబఆజీఎ తాలూకు శుభాకాంక్షలు. మన పూర్వ రాష్ట్రపతి డాక్టర్ శ్రీ రాధాకృష్ణన్ జయంతి సందర్భం లో ఆయన కు కూడా నేను శ్రద్ధాంజలి ని సమర్పిస్తున్నాను" అని పేర్కొన్నారు.

కరోనా నుంచి కోలుకున్న మంత్రి కెటిఆర్..అసెంబ్లీ సమావేశాలకు హాజరు

హైదరాబాద్, సెప్టెంబర్ 5: ఇటీవలే కరోనా బారినపడిన మంత్రి కెటిఆర్‌కు సోమవారం వైద్యులు పరీక్షలు చేయగా? కరోనా నెగెటివ్‌గా వచ్చిందని పేర్కొన్నారు. ఫలితంగా కరోనా నుంచి కెటిఆర్ పూర్తిగా కోలుకున్నట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఈ మేరకు టిఆర్ఎస్ పార్టీ సోమవారం ఓ ప్రకటనను విడుదల చేసింది. రేపటి (మంగళవారం) నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే. కరోనా బారిన పడ్డ కెటిఆర్ ఈ సమావేశాలకు హాజరవుతారా? లేదా? అన్న విషయంపై నిన్నటిదాకా సందిగ్ధత నెలకొనగా? అసెంబ్లీ సమావేశాల ప్రారంభానికి ఓ రోజు ముందుగా ఆ సందిగ్ధత వీడిపోయింది. కరోనా నుంచి పూర్తిగా కోలుకున్న నేపథ్యంలో అసెంబ్లీ సమావేశాలకు కెటిఆర్ హాజరవుతారని టిఆర్ఎస్ ప్రకటించింది.

సమీకృత కలెక్టరేట్‌ను ప్రారంభించిన సీఎం కేసీఆర్

నిజామాబాద్, సెప్టెంబర్ 5: రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నిజామాబాద్ జిల్లాలో పర్యటిస్తున్నారు. జిల్లాలో నూతనంగా నిర్మించిన నిజామాబాద్ జిల్లా సమీకృత కలెక్టరేట్‌కు రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ప్రభుత్వం పరిపాలనా సౌలభ్యం కోసం కొత్త జిల్లాలను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా జిల్లాల్లో సకల సదుపాయాలతో సమీకృత కలెక్టరేట్లను నిర్మించేందుకు నిర్ణయించిన విషయం విధితమే. ఇందులో భాగంగా నిజామాబాద్‌లో సుమారు 25 ఎకరాల విస్తీర్ణంలో ప్రభుత్వం సకల సదుపాయాలతో సమీకృత కలెక్టరేట్‌ను నిర్మించింది. నిజామాబాద్ జిల్లా సమీకృత కలెక్టరేట్ ముఖ్యమంత్రి ఈరోజు ప్రారంభించారు.

బీజేపీయేతర ప్రభుత్వం వస్తే.. దేశవ్యాప్తంగా ఫ్రీ కరెంట్ : కేసీఆర్

నిజామాబాద్, సెప్టెంబర్ 5: కేంద్రంలో బీజేపీయేతర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే.. దేశవ్యాప్తంగా ఉచితంగా కరెంట్ ఇస్తామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. నిజామాబాద్ జిల్లా కలెక్టరేట్ ను ప్రారంభించిన అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో సీఎం కేసీఆర్ మాట్లాడుతూ? ఢిల్లీ గద్దె మీద కూడా మన ప్రభుత్వమే రాబోతోందన్నారు.

దుర్మార్గమైన బీజేపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలన్నారు. దేశం కోసం తెలంగాణ నుంచి మనం పోరాటం చేయాలన్నారు. 60 ఏండ్లు మొత్తుకున్న గిరిజన బిడ్డలకు పంచాయతీలను ఏర్పాటు చేయలేదు.

3600 తండాలను పంచాయతీలను ఏర్పాటు చేస్తే 3600 మంది సర్పంచ్‌లు అయ్యారన్నారు. గురుకుల పాఠశాలలు, కల్యాణలక్ష్మి, రైతుబీమా వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని కేసీఆర్ స్పష్టం చేశారు. మీటర్లు పెట్టమన్న వారికే మీటర్లు పెట్టాలన్నారు. జాతీయ రాజకీయ ప్రస్థానాన్ని నిజామాబాద్ గడ్డ మీద నుంచే ప్రారంభిస్తానన్నారు.

కాళేశ్వరం జలాలతో నిజామాబాద్ జిల్లా అంతా సస్యశ్యామలం అవుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. నిజామాబాద్ జిల్లా కలెక్టరేట్ ను ప్రారంభించిన అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో సీఎం కేసీఆర్ మాట్లాడుతూ? దేశంలో 24 గంటలు కరెంట్ ఇచ్చేది ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ అన్నారు. దళితులకు రూ.10లక్షలు ఇచ్చే ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ అన్నారు. గతంలో రూ.200 పెన్షన్ ఇస్తే? ఇప్పుడు రూ.2వేలు ఇస్తున్నామన్నారు. బోరుకో మీటర్ పెట్టాలని నరేంద్ర మోడీ అంటున్నారన్నారు. రైతుల భూములను లాక్కొని మోడీ తన దోస్తులకు ఇవ్వాలని చూస్తున్నారన్నారు. చాలా పెద్ద కుట్ర చేస్తున్నారన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో చేపపిల్లల పంపిణీ ప్రారంభించిన మంత్రి తలసాని

జనగామ. సెప్టెంబర్ 5: ఉచిత చేపపిల్లల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్‌లోని పల్లెగుట్ట వద్ద ఎమ్మెల్యే రాజయ్యతో కలిసి ఘన్‌పూర్ రిజర్వాయర్‌లో 3 లక్షల చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ.. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంతోపాటు కుల వృత్తులను ప్రోత్సహించాలనేది ప్రభుత్వ ఉద్దేశమన్నారు. ఇందులో భాగంగా దేశంలో ఎక్కడా లేనివిధంగా సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు చేప పిల్లలను ఏటా ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. చెరువులపై పూర్తి హక్కు మత్స్య కారులకే ఉంటుందని, అలాంటి చెరువులను దళారులకు అప్పగించి నష్టపోవద్దని సూచించారు. మత్స్యకారులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని చెప్పారు. చేప పిల్లల విడుదల, పర్యవేక్షణ బాధ్యత వారిపైనే ఉందన్నారు.

విద్యావ్యవస్థలో దేశమంతా తెలంగాణవైపు చూస్తున్నది: మంత్రి సబిత

హైదరాబాద్, సెప్టెంబర్ 5: విద్యావ్యవస్థలో దేశమంతా తెలంగాణ వైపు చూస్తున్నదని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. కరోనా సమయంలో టీచర్లు చేసిన కృషిని సమాజం ఎప్పటికీ మర్చిపోదని చెప్పారు. హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడులకు మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మహమూద్ అలీ పాల్గొన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపాటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం మంత్రి సబితా రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చేరే విద్యార్థుల సంఖ్య పెరుగుతున్నదని చెప్పారు. దేశంలో ఎక్కడాలేని విధంగా గురుకులాలు ఏర్పాటుచేసి ఉచిత విద్య అందిస్తున్నామని వెల్లడించారు. తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మనకు రావాల్సిన నిధులు కూడా రాకుండా కేంద్రం కుట్ర చేస్తున్నదని విమర్శించారు. ఉపాధ్యాయ దినోత్సవంలో పాల్గొనడం ఆనందంగా ఉందని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని చెప్పారు. విద్యారంగానికి సీఎం కేసీఆర్ అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని వెల్లడించారు. విద్యాశాఖ నిధులు కూడా విడుదల కావడంలేదంటే మన రాష్ట్రంపై కేంద్రానికి ఎంత ప్రేమ ఉందో అర్థం చేసుకోవచ్చని ఆగ్రహం వ్యక్తం చేశారు.

మంగోలియాలో పర్యటించనున్న రక్షణ శాఖ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5: తూర్పు ఆసియా దేశాలతో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పెంపొందించే విధానాన్ని ముందుకు తీసుకుపోతూ భారత రక్షణ శాఖ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ ఈ నెల (సెప్టెంబర్,2022) 05-07వ తేదీలలో మధ్య మంగోలియాలో అధికారికంగా పర్యటించనున్నారు.

ఇది మంగోలియాకు భారత రక్షణ మంత్రి చేస్తున్న మొట్టమొదటి పర్యటన. ఇది రెండు దేశాల మధ్య రక్షణ సహకారం మరియు వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత పటిష్టం చేస్తుంది. పర్యటన సందర్భంగా శ్రీ రాజ్‌నాథ్ సింగ్ మంగోలియా దేశ రక్షణ మంత్రి లెఫ్టినెంట్ జనరల్ సైఖన్‌బయార్‌తో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. మంగోలియా అధ్యక్షుడు హెచ్.ఇ. శ్రీ. యు. ఖురేల్‌సుఖ్ మరియు మంగోలియా స్టేట్ గ్రేట్ ఖురల్ చైర్మన్, హెచ్.ఈ. మిస్టర్ ఈ జండాన్‌షాటర్లతో కూడా సమావేశం కానున్నారు. మొత్తం ప్రాంతంలో శాంతి, శ్రేయస్సును పెంపొందించడానికి రెండు ప్రజాస్వామ్యాలు ఉమ్మడి ఆసక్తిని కలిగి ఉన్నాయి. భారత దేశం మరియు మంగోలియా వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పంచుకుంటాయి ఈ భాగస్వామ్యానికి రక్షణ రంగం ఎంతో కీలక స్తంభం.

జాయింట్ వర్కింగ్ గ్రూప్ సమావేశం, మిలిటరీ టు మిలిటరీ ఎక్స్ఛేంజీలు, ఉన్నత స్థాయి సందర్శనలు, సామర్థ్యం పెంపుదల మరియు శిక్షణ కార్యక్రమాలు మరియు ద్వైపాక్షిక వ్యాయామాలతో సహా రెండు దేశాల మధ్య విస్తృత పరిచయాలను చేర్చడానికి మంగోలియాతో ద్వైపాక్షిక రక్షణ నిశ్చితార్థాలు గత కాలంగా విస్తరిస్తున్నాయి. ద్వైపాక్షిక చర్చల సందర్భంగా, ఇద్దరు రక్షణ మంత్రులు భారతదేశం, మంగోలియా మధ్య ద్వైపాక్షిక రక్షణ సహకారాన్ని సమీక్షిస్తారు మరియు ద్వైపాక్షిక నిశ్చితార్థాలను మరింత బలోపేతం చేయడానికి కొత్త కార్యక్రమాలను అన్వేషి?ంచనున్నారు. భాగస్వామ్య ఆసక్తి ఉన్న ప్రాంతీయ మరియు ప్రపంచ సమస్యలపై కూడా ఇరువురు నేతలు అభిప్రాయాలను పంచుకోనున్నారు.

రాష్ట్రంలో పెరిగిన మత్స్య సంపద: మంత్రి సబితా రెడ్డి

రంగారెడ్డి, సెప్టెంబర్ 5: గతంలో చేపల కోసం ఆంధ్ర ప్రాంతంపై ఆధారపడే వాళ్లమని, ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలతో రాష్ట్రంలో మత్స్య సంపద పెరిగిందని మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మిషన్ కాకతీయతో చెరువుల్లో పూడికతీత పనులతో అవి జలకళ సంతరించుకున్నాయని చెప్పారు. ఉచిత చేప పిల్లల పంపిణిలో భాగంగా రంగారెడ్డి జిల్లా జలపల్లి పెద్ద చెరువులో కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. అనంతరం మంత్రి సిబితా రెడ్డి మాట్లాడుతూ.. అన్ని కులవృత్తుల వారికి పెద్దపీట వేస్తూ ఆర్థికంగా ఎదగడానికి సీఎం కేసీఆర్ ఇలాంటి పథకాలను ప్రవేశపెట్టారన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా ఈ ఏడాది 26,778 నీటి వనరులలో రూ.68 కోట్ల వ్యయంతో 88.53 కోట్ల చేప పిల్లలను విడుదల చేయనున్నామని పేర్కొన్నారు. సరఫరదారుడు తీసుకొచ్చిన చేప పిల్లలను నిశితంగా పరిశీలించి, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉన్నవాటినే చెరువుల్లో విడుదల చేయాలని స్పష్టం చేశారు. ముందుగా సీజనల్ చెరువుల్లో చేప పిల్లలను విడుదల చేయాలని ఆదేశించారు. మత్స్యకారుల అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో ఈ కార్యక్రమం అమలు చేస్తున్నట్లు తెలిపారు. చెరువుల్లో నీటినిల్వలను పర్యవేక్షించేందుకు జియోట్యాగింగ్ చేస్తున్నామన్నారు

డెంగ్యూపై యుద్ధం ప్రకటించిన టీఎస్ సర్కార్

హైదరాబాద్, సెప్టెంబర్ 5: రోజురోజుకు డెంగ్యూ కేసులు పెరుగుతుండడంతో తెలంగాణ ప్రభుత్వం డెంగ్యూ వ్యాధిపై యుద్ధం ప్రకటించింది. వైద్యారోగ్య, మున్సిపల్ శాఖలతో కలిసి చర్యలు చేపట్టనున్నాయి. రాష్ట్ర మంత్రులు కేటీఆర్, హరీశ్ రావులు సంయుక్త సమావేశమై.. జీహెచ్ఎంసీ సహా అన్ని మున్సిపాలిటీల్లో జ్వర సర్వే చేయనున్నారు. జీహెచ్ఎంసీలో బూస్టర్ డోస్ విరివిగా వేసేలా కార్యక్రమం చేపట్టనున్నారు.

అహ్మదాబాద్‌లో త్వరలోనే ప్రపంచంలోనే అతి పెద్ద స్పోర్ట్స్ సిటీ: -మంత్రి శ్రీ అమిత్ షా

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5: కేంద్ర హోం మంత్రి శ్రీ అమిత్ షాఅహ్మదాబాద్ ట్రాన్స్ స్టేడియా లోని ఈకేఏ అరేనా లో 36వ జాతీయ క్రీడల గీతాన్ని,మస్కట్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి గుజ రాత్ ముఖ్యమంత్రి శ్రీ భూపేంద్ర పటేల్ , కేంద్ర క్రీడా శాఖ మంత్రి శ్రీ అనురాగ్ ఠాకూర్ కూడా హాజరయ్యారు.

ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో కేంద్ర హోం మంత్రి శ్రీ అమిత్ షా ప్రసంగిస్తూ, అహ్మదాబాద్ నగరాన్ని త్వరలోనేప్రపంచంలోనే అతి పెద్ద స్పోర్ట్స్ సిటీగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. "పదేళ్ల క్రితం, మోదీ జీ ఇక్కడ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, ఖేల్ మహాకుంభ్ ను ప్రారంభించారు. ఆ సమయంలో గుజరాత్ ప్రపంచ పటంలో క్రీడలలో ఎక్కడా లేదు" అనిశ్రీ షా అన్నారు:

"ఇప్పుడు, మనం నరేంద్ర మోడీ స్టేడియంను కలిగి ఉన్నాము, ఇది ప్రపంచంలోనే అతిపెద్ద స్టేడియం, అతి త్వరలో మనం ప్రపంచంలోని అతిపెద్ద క్రీడా నగరాన్ని కూడా కలిగి ఉంటాము" అని శ్రీ షా మెజెస్టిక్ వెన్యూ వద్ద 10,000 మందికి పైగా ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ తెలిపారు.

గాంధీ నగర్ నుండి ఎంపిగా ఉన్న హోం మంత్రి శ్రీ అమిత్ షా గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ భూపేంద్ర పటేల్, కేంద్ర యువజన వ్యవహారాలు ,క్రీడల మంత్రి శ్రీ అనురాగ్ ఠాకూర్ లతో కలసి కన్నుల పండవగా జరిగిన కర్టెన్-ఫంక్షన్ లో పాల్గొన్నారు. సెప్టెంబర్ 29 నుంచి అక్టోబర్ 12 వరకు గుజరాత్ లోని ఆరు నగరాల్లో దేశపు అతి పెద్ద జాతీయ క్రీడలను నిర్వహించనున్నారు.

"ఒకప్పుడు, మనం గుజ్జులను ఎక్కువగా కేవలం వ్యాపారవేత్తలుగా చూసేవాళ్ళం. కానీ మోదీ జీ 11 సంవత్సరాల క్రితం ఖేల్ మహాకుంభ్ ను ప్రారంభించారు. తరువాత ఆ కార్యక్రమం చాలా పెద్దదిగా మారింది, ఇప్పుడు ఈ ఎడిషన్ లో 55 లక్షల మంది యువకులు పాల్గొన్నారు. విజేతలకు రూ.29 కోట్ల ప్రైజ్ మనీని కూడా ఆఫర్ చేశాం' అని గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ తెలిపారు.

ఏడేళ్ల తర్వాత జాతీయ క్రీడలు పునఃప్రారంభం కావడం సంతోషంగా ఉంది. ఇది ఎన్నడూ లేనంత అతిపెద్దది, గొప్పది అవుతుంది" అని కేంద్ర క్రీడల మంత్రి అనురాగ్ ఠాకూర్ అన్నారు. ఈ స్థాయిలో ఒక కార్యక్రమాన్ని నిర్వహించడానికి సాధారణంగా సంవత్సరాలు పడుతుంది, కాని గుజరాత్ మూడు నెలల కంటే తక్కువ సమయంలో దీనిని చేసిందని ఆయన అన్నారు. "సిఎం ప్రయత్నాలకు ధన్యవాదాలు, ఐఓఎ మా చొరవకు పెద్ద ఎత్తున మద్దతు ఇస్తోంది. ఇస్తుంది. 12,000 మందికి పైగా అథ్లెట్లు, అధికారులు, సహాయక వేదికలు క్రీడా వైభవాన్ని మాత్రమే కాకుండా గార్బాను కూడా ఆస్వాదిస్తాయి" అని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో గుజరాత్ క్రీడల శాఖ మంత్రి శ్రీ హర్ష్ సంఘవి, ఐఓఎ సెక్రటరీ జనరల్ రాజీవ్ మెహతాతో సహా పలువురు రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు. క్రీడలు జరిగే ఆరు ఆతిథ్య నగరాల మేయర్లు- కిరీట్ కుమార్ జె పర్మార్ (అహ్మదాబాద్), హేమాలి బోఘవాలా (సూరత్), కియూర్ రోకడియా (వడోదర), ప్రదీప్ దావ్ (రాజ్కోట్), కీర్తి దనిధారియా (భావ్నగర్), హితేష్ మక్వానా (గాంధీనగర్) కూడా హాజరయ్యారు.

రాష్ట్రంలోని టాప్ 3 పాఠశాలలు, జిల్లాలు ,మునిసిపల్ కార్పొరేషన్లతో సహా, ఖేల్ మహాకుంభ్ విజేతలను మస్కట్ ప్రారంభానికి కొద్దిసేపటి ముందు సత్కరించారు.

గుజరాతీలో సావాజ్, సింహం అనే శీర్షికతో, మస్కట్ భారతదేశ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక గా నిలుస్తుంది. అదే సమయంలో మళ్ళీ ప్రపంచ నాయకత్వం దిశగా వేగంగా అభివృద్ధి చెందుతున్న భారతదేశ సంగ్రహావలోకనం కూడా ఇస్తుంది,

జుడేగా ఇండియా, జితేగా ఇండియా తాత్వికతను వివరించే ఈ క్రీడా గీతాన్ని బాలీవుడ్ స్టార్ సింగర్ సుఖ్విందర్ సింగ్ ఆలపించారు.

స్టాచ్యూ ఆఫ్ యూనిటీ ,సబర్మతి వంటి చారిత్రాత్మక ప్రదేశాలను అనుసంధానించడానికి , అనుభూతి చెందడానికి జాతీయ క్రీడా ఉత్సవం థీమ్ సాంగ్ సాహిత్యం దేశంలోని యువతకు స్ఫూర్తినిస్తుంది. ఆకట్టుకునే క్రీడా దృశ్యాలతో అలంకరించబడిన ఈ థీమ్ సాంగ్ ప్రతికూలత ఉన్నప్పటికీ అథ్లెట్లు ఎలా విజయం సాధిస్తారో హృదయాన్ని సంగ్రహిస్తుంది.

చరిత్రలో నేటినిజం

(సెప్టెంబర్ 6 అద్దేవల్లి రామమోహనరావు జయంతి..) -రాధశ్రీ సెల్:9494481210

రేపటి తరం నిర్మాత ఉపాధ్యాయుడే

('జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం' సందర్భంగా)

స్వతంత్ర భారత తొలి ఉపరాష్ట్రపతి, ద్వితీయ రాష్ట్రపతి, అపర మేధావి, సామాజిక శాస్త్రవేత్త, తత్వవేత్త, ఆదర్శ ఉపాధ్యాయుడు సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకొని 05 సెప్టెంబర్‌న దేశవ్యాప్తంగా "జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని" పండుగలా వాడవాడలా, అన్ని విద్యాలయాల్లో ఘనంగా నిర్వహించుకుంటున్నాం. మట్టిని మాణిక్యంగా, మనిషిని మహామనీషిగా, వ్యక్తిలో వ్యక్తిత్వ వెలుగులు నింపుతూ, నిరక్షరాస్యుడిలో అక్షర విత్తులు నాటుతూ, రేపటి తరాన్ని నిర్మించే మహాయజ్ఞంలో ప్రధాన భూమికను నిర్వహించేది ఉపాధ్యాయుడు ఒక్కడే. భవిష్యత్ తరం నిర్మాణంలో, దేశ సమగ్రాభివృద్ధిలో గురువు పాత్ర అమోఘం, అనిర్వచనీయం. భారతీయ సంస్కృతిలో గురువు మూల స్తంభంగా నిలబడి ఉన్నాడు. జగన్నాథుడు శ్రీ కృష్ణుడు, సకల గుణ సంపన్నుడు శ్రీ రాముడు కూడా గురువు చెక్కిన అపురూప భగవత్ రూపాలే. సన్మార్గాన్ని చూపే దీపస్తంభం, రాతిని నాతిగ మార్చగల నేర్పరి, ప్రతి ప్రశ్నకు సమాధానం ఇవ్వగల జ్ఞాని, విజ్ఞాన వితరణశీలి, జ్ఞాన బోధకుడు, వివేక జ్యోతి, నిస్వార్థ అక్షర కర్షకుడు, సమాజ క్షేత్రంలో విలువల విత్తులు నాటే అనంత విజ్ఞాన మేధోసంపన్నుడు అయిన ఉపాధ్యాయుడు సమాజ నిర్మాతగా అద్వితీయ సేవలను అందిస్తున్నాడు. గురువును గౌరవించని సమాజం నరక సమానం. గురు బోధనలు వినని తనువు వింత జంతువే. గురువును నమ్మని శిష్యుడు నిరక్షరాస్యుడు. గురువు రేపటి తరానికి పాఠాల బోధకుడు మాత్రమే కాదు సన్మార్గాలు బాట చూపగల మార్గదర్శి.

ఆదర్శ ఉపాధ్యాయుడు సర్వేపల్లి రాధాకృష్ణన్:

05 సెప్టెంబర్ 1888న తిరుత్తని, ఆంధ్రప్రదేశ్‌లో బ్రాహ్మణ మధ్య తరగతి కుటుంబంలో జన్మించిన రాధాకృష్ణన్ విద్యాభ్యాసం తిరుపతి, వెల్లూర్‌లలో కొనసాగింది. చెన్నైలో ఫిలాసఫీలో పిజీ చేశారు. చెన్నై, కలకత్తా, మైసూర్‌లలో ఆచార్యుడిగా విశిష్ట సేవలు అందించారు. భారతీయ తత్వాన్ని విశ్వ వ్యాప్తం చేయుటలో సఫలీకృతులైనారు. ఆంధ్ర, బెనారస్ విశ్వవిద్యాలయాలకు ఉపకులపతిగా సేవలను అందించారు. తన జన్మదినాన్ని పురస్కరించుకొని 05 సెప్టెంబర్ 1962 నుంచి దేశవ్యాప్తంగా 'జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం' జరుపుకుంటున్నాం. అత్యంత ప్రతిభాశాలి అయిన రాధాకృష్ణన్ పేరును 16 సార్లు లిటరేచర్‌లో, 11 సార్లు నోబెల్ శాంతి బహుమతికి నామినేట్ చేయడం జరిగింది. యునెస్కో బోర్డుకు చైర్మన్‌గా పని చేశారు. గౌతమ బుద్ధ, రవీంద్రనాథ్ ఠాగూర్ తత్వాలపై మాత్రమే కాకుండా సమకాలీన ఫిలాసఫీలో పలు రచనలు చేసి ప్రపంచ దేశాలను ఆశ్చర్య చకితులను చేశారు. 16 ఏప్రిల్ 1975న తుది శ్వాస విడిచిన రాధాకృష్ణన్ సదా గురువులకు, విద్యార్థులకు ఆదర్శ ఉపాధ్యాయుడే.

విద్య సమపార్జనలో కేంద్ర బిందువు:

మానవ సమాజోద్ధరణ మహాయజ్ఞంలో ప్రథమ స్థానం గురువుదే. పేదరికం, అధిక జనాభా, అనారోగ్యాలు, ఆకలి చావులు, నిరుద్యోగం లాంటి సమస్యలకు సమాధానం విద్యాధిక సమాజ నిర్మాణమే. విద్య సమపార్జనలో ఉపాధ్యాయుడే కేంద్రబిందువు. లేత విద్యార్థి శారీరక, మానసిక ఎదుగుదల బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించగలిగేది గురువు మాత్రమే. ఆధునిక సమాజంలో విలువలు, ప్రాధాన్యతలు మారుతున్నాయి. ఉపాధ్యాయుల అంకితభావంలో కూడా మార్పు కనిపిస్తున్నది. ఉపాధ్యాయ వృతి వెలకట్టలేనిది, అత్యంత పవిత్రమైంది. నేటి ఉపాధ్యాయుడి నిర్లక్ష్యం రేపటి సమాజ అశాంతికి కారణం అవుతుంది. బోధన వృత్తి కాదు, అదో పవిత్ర బాధ్యత అని గురువులు గుర్తెరుగాలి. చురుకైన, అత్యాధునిక, సృజనశీల, వినూత్న, మేధో వికసిత సమాజ నాయకులను తయారు చేయగలిగే సామర్థ్యం ఉపాధ్యాయుడి సొంతం. అసంఘటిత మానవ వనరులను సంఘటిత, సదాలోచనల శాస్త్రసాంకేతిక నిపుణులుగా తీర్చిదిద్దగల నేర్పరి గురువు మాత్రమే. నేటి సమాజ ఉపాధ్యాయుల్లో కూడా వ్యాపార ధోరణి కనబడుతోంది. పాఠశాలలో బెల్, బిల్ సంస్కృతి పెరుగుతోంది. చదువు సంస్కృతిని, సాంప్రదాయాలను, మానవీయ విలువలను పెంపొందించాలి. పుస్తకంలోని పాఠాల బోధనతో పాటు జీవన నైపుణ్యాలను, జీవించే కళను నేర్పించగలగాలి. పాఠ్యాంశాల్లో పట్టు, సుక్ష్మ గ్రాహకశక్తి, అనువర్తిత పరిజ్ఞానం, సంక్షోభాలను అధిగమించగల నేర్పు లాంటి పలు అంశాలను అందించగలిగిన వారే అసలైన గురువులు అవుతారు. గురు శిష్య పరంపర ఆరోగ్యంగా, బలంగా కొనసాగితేనే సమాజోద్ధరణ సుసాధ్యం అవుతుంది. నేటి ప్రభుత్వాలు, రాజకీయ వ్యవస్థలు ఉపాధ్యాయులను సాధారణ ఉద్యోగులుగానే చూస్తున్నారు. గురువుకు ఇవ్వాల్సిన కనీస గౌరవాలు పలుచబడుతున్నాయి. గురువును నిర్లక్ష్యం చేస్తే రేపటి తరం శిక్షను అనుభవిస్తుంది.

చదువు, సంస్కారాల కలబోత:

'గురు సాక్ష్యాత్ పరఃబ్రహ్మ' అనే నానుడి మన నరనరాల్లో జీర్ణించుకు పోవాలి. గురువులో దైవాన్ని చూడగలిగే విద్యార్థులు రేపటి సమాజంలో పూజ్యనీయులు అవుతారు. పరీక్షలో పాస్ కావడానికే కాదు, పరిపూర్ణ వ్యక్తిగా ఎదగడానికి చదువులు ఉపకరించాలి. విలువలు బోధించని విద్య సుగంధమే లేని ప్లాస్టిక్ మల్లెపువ్వు లాంటిది. 'మె?క్కై వంగనిది మానై వంగునా' అను నానుడిని నిరంతరం గుర్తుంచుకోవాలి. బాల్యం నుంచే చదువు, సంస్కారాలు నూరి పోయాలి. బాధ్యతగల రేపటి పౌరులను తయారు చేసే కేంద్రాలుగా విద్యాలయాలు పూజ్యనీయ క్షేత్రాలుగా నిలబడాలి. జ్ఞాన భాండాగారం, ప్రేరణామూర్తి, ప్రేమ చెలిమె, స్నేహ హస్తం, సంస్కర్త, బోధకుడు, మెంటర్, గైడ్, వివేక సంపన్నుడు, విజ్ఞాన గని, శాంత సముద్రుడు, ఫెసిలిటేటర్, డిమానిస్ట్రేటర్, నైపుణ్య ఊట, నాయకత్వ బాట, తడబడినపుడు ఊత కర్ర, సదా స్మరణీయుడు, నిత్య విద్యార్థి అయిన గురువును మన మనోమందిరాల్లో స్థాపించుకొని సన్మార్గంలో నడుద్దాం, విజ్ఞాన సమాజానికి దిశ నిర్ధేశనం చేద్దాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

ఆటో బోల్తా.. ఒకరి మృతి..

మెదక్, సెప్టెంబర్ 5 : నేటినిజం ప్రతినిధి):మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిధిలోని కాదులూరు శివారులో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. సోమవారం ఉదయం అదుపుతప్పి ఆటో బోల్తా పడగా.. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరో ముగ్గురికి గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు బాధితులను జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. నార్సింగ్ నుంచి కూలి పనుల కోసం బోదంపల్లి వైపు వస్తుండగా కాదులూరు వద్ద అదుపుతప్పి ఆటో బోల్తా పడింది. అందులో ఉన్న ఉప్పరి కున్నమా అక్కడికక్కడే మృతి చెందారు. గాయపడిన ముగ్గురు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

తెలంగాణ రాష్ట్రంలో నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 5: తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో నాలుగు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

ఆగ్నేయ మధ్యప్రదేశ్ నుంచి మరాఠ్వాడ, మధ్య మహారాష్ట్ర, అంతర్గత కర్ణాటక మీదుగా కొమొరిన్ ప్రాంతం వరకు సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తు వరకు ఉత్తర-దక్షిణ ద్రోణి కొనసాగుతుందని తెలిపింది. దీని ప్రభావంతో ఈ నెల 8 వరకు వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని వివరించింది. ఈరోజు నిర్మల్, జగిత్యాల, కరీంనగర్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, జనగామ, యాదాద్రి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ ప్రాథమిక హెచ్చరిక జారీ చేసింది.

ఈనెల 9న వినాయక నిమజ్జనం : ఉత్సవ సమితి

హైదరాబాద్, సెప్టెంబర్ 5: ఈనెల 9వ తేదీననే వినాయక నిమజ్జనం జరుగుతుందని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి తెలిపింది. వినాయక నిమజ్జనంపై కొన్ని దుష్టశక్తులు రాద్ధాంతం చేస్తున్నాయన్నారు. హిందూ పండుగలపై ఆంక్షలు పెట్టాలని చూస్తున్నాయని ఉత్సవ సమితి తెలిపింది. భక్తుల మనోభావాలను ప్రభుత్వం దెబ్బ తీస్తోందని, అసెంబ్లీలో హిందూ ఎమ్మెల్యేలంతా మాట్లాడాలని పేర్కొంది. నిమజ్జనాలపై ప్రభుత్వం చట్టం చేయాలని, నిమజ్జనాల వల్ల హుస్సేన్ సాగర్ కలుషితం కావడం లేదని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి పేర్కొంది.

ఏపీలో కళావిహీనంగా మారిన గురుపూజోత్సవం : పవన్‌కల్యాణ్

అమరావతి, సెప్టెంబర్ 5: గురువులను వేధించిన వారంతా చరిత్రహీనులుగా మిగిలిపోయారని జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అన్నారు . గురుపూజోత్సవ సందర్భంగా ఉపాధ్యాయుల సానుకూల డిమాండ్లకు జనసేన మద్దతు ఉంటుందని ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో ఉపాధ్యాయ దినోత్సవం కళావిహీనం తనను బాధ కలిగించిం దని పేర్కొన్నారు. తమ సమస్యలను పరిష్కరించాలని ఉపధ్యాయులు వేడుకలను బహిష్కరించాలని నిర్ణయం తీసుకున్నారని తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం టీచర్లకు పెడుతున్న మానసిక క్షోభ, హింసకు ఇదే నిదర్శమని అన్నారు. సమాజ ఉన్నతికి ఉపాధ్యాయులే మార్గదర్శకులని పవన్‌కల్యాణ్ అభిప్రాయపడ్డారు. వేదకాలం నుంచి గురు, శిష్యుల అనుబంధం కాలాలకు అనుగుణంగా కొనసాగుతుందని అన్నారు.

ఈ నెల 5-7 తేదీల్లో, ఇటలీలోని మిలన్‌లో పర్యటించనున్న కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి శ్రీ హర్‌దీప్ సింగ్ పూరి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3: కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి శ్రీ హర్‌దీప్ సింగ్ పూరి నేతృత్వంలో కేంద్ర అధికారులు, వ్యాపార ప్రతినిధుల బృందం ఇటలీ పర్యటనకు వెళ్తోంది. మిలన్‌లో జరిగే గ్యాస్‌టెక్ మిలన్-2022 కార్యక్రమానికి ఈ బృందం హాజరవుతుంది. ఈ నెల 5వ తేదీ నుంచి 7వ తేదీ వరకు పర్యటన సాగుతుంది.

వివిధ దేశాల మంత్రులు, ప్రపంచ స్థాయి ఇంధన సంస్థల సీఈవోలు కలిసే అతి పెద్ద కార్యక్రమం ఇది. ఎల్ఎన్‌జీ మీద, మారుతున్న ఇంధన అవసరాల మీద, మహమ్మారి తర్వాత ఆర్థిక పునరుద్ధరణ అంచనాల మీద, ఇంధన పరివర్తన కోసం ఒక మార్గాన్ని నిర్దేశించడంపై చర్చలు జరుగుతాయి.

ఈజిప్టు పెట్రోలియం ఉ ఖనిజ వనరుల శాఖ మంత్రి, పోర్చుగల్ ఇంధన శాఖ కార్యదర్శితో కలిసి శ్రీ హర్‌దీప్ సింగ్ పూరి ప్రారంభ వేడుకల్లో పాల్గొంటారు. "ఇంధన భద్రత, పరివర్తన", "అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఇంధన పరివర్తన" అంశాల మీద జరిగే మంత్రుల ప్యానెల్ చర్చల్లో కూడా పాల్గొంటారు.

"ఇండియా స్పాట్‌లైట్: భారతదేశ ఇంధన పరిశ్రమను శక్తిమంతం చేయడం - సుస్థిర భవిష్యత్తు కోసం కొత్త మార్గాలు" అంశంపై జరిగే ప్యానెల్ చర్చకు శ్రీ పూరి అధ్యక్షత వహిస్తారు.

గ్యాస్‌టెక్ మిలన్-2022కి హాజరయ్యే వివిధ దేశాల మంత్రులు, అంతర్జాతీయ ఇంధన సంస్థల సీఈవోలతోనూ భారత కేంద్ర మంత్రి ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహిస్తారు.

ఆ ప్రదర్శనలో, భారతీయ ఇంధన సంస్థల ఎగ్జిబిషన్ స్టాళ్లను కూడా ఆయన ప్రారంభిస్తారు.

భారతదేశ ఆర్థిక వృద్ధిని, మొత్తం ఇంధన విలువ గొలుసులో మన దేశంలో ఉన్న పెట్టుబడి అవకాశాలను తెలియజేయడానికి ఈ పర్యటన ఒక అవకాశంగా ఉంటుంది.

మంత్రిత్వ శాఖ నిర్వహించనున్న ప్రధాన కార్యక్రమం 'ఇండియా ఎనర్జీ వీక్', వచ్చే ఏడాది ఫిబ్రవరి 5 నుంచి 8 వరకు బెంగళూరులో జరుగుతుంది. ఈ పర్యటన సందర్భంగా మంత్రి ఆ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు.

"హైదరాబాద్ విమోచన దినోత్సవ" సంబురాలను ఏడాదిపాటు జరుపుకోవడానికి ఆమోదం తెలిపిన భారత ప్రభుత్వం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3: భారతదేశానికి స్వాతంత్ర్యం లభించిన ఏడాది తర్వాత స్వేచ్ఛావాయువులు పీల్చిన తెలంగాణ గడ్డపై స్వాతంత్ర్య వజ్రోత్సవాలను (75 ఏళ్ల సంబురాలు) ఘనంగా నిర్వహించాలని కేంద్ర సాంస్కృతిక శాఖ నిర్ణయించింది. ఇందులో భాగంగా సెప్టెంబర్ 17న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కేంద్ర సాంస్కృతిక శాఖ తెలిపింది. "హైదరాబాద్ విమోచన దినోత్సవ" సంబురాలను ఏడాదిపాటు జరుపుకోవడానికి భారత ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

ఈ కార్యక్రమానికి కేంద్ర హోంశాఖ మంత్రి శ్రీ అమిత్ షా ముఖ్య అతిథిగా హాజరుకానుండగా.. తెలంగాణ ముఖ్యమంత్రి తో పాటు మహారాష్ట్ర, కర్ణాటక ముఖ్యమంత్రులను కూడా హైదరాబాద్ లో జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా హాజరుకావాలని సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆహ్వానించింది..

సంవత్సర కాలం పాటు నిర్వహించే ఈ సంస్మరణ కార్యక్రమాలు సంస్థానం విముక్తి కోసం, భారతదేశంలో సంస్థానం విలీనం కావడానికి తమ జీవితాలను అర్పించిన వారందరికీ నివాళులర్పించడం లక్ష్యంగా పెట్టుకుంది.భారత స్వాతంత్ర్య సంగ్రామంలో, సంస్థానం విమోచనంలో మన పెద్దలు చేసిన త్యాగాలను, వారి శౌర్య, పరాక్రమాలను ప్రస్తుత తరానికి తెలియజేయడమే ఈ కార్యక్రమ ముఖ్యోద్దేశం. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన దాదాపు ఏడాది తర్వాత అంటే 17 సెప్టెంబర్, 1948లో, హైదరాబాద్ సంస్థానం నిజాం పాలన నుండి స్వాతంత్ర్యం పొందింది.

బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా రాంజీ గోండ్ చేసిన పోరాటంతో సహా మొత్తం స్వాతంత్ర్యోద్యమంలో జరిగిన పోరాటాలకు సంబంధించిన దృష్టాంతాలతో చరిత్ర నిండి ఉంది; కొమరం భీం పోరాటం; 1857లో హైదరాబాదు నగరంలోని కోఠిలో బ్రిటిష్ రెసిడెంట్ కమిషనర్ నివాసంపై భారత జాతీయ పతాకాన్ని ఎగురవేయాలనుకున్న తుర్రేబాజ్ ఖాన్ శౌర్య పరాక్రమాలు మనకు ఉదాహరణలుగా నిలుస్తాయి.

భారత స్వాతంత్ర్యానంతరం ఈ పోరాటం ఉధృతంగా మారింది. వందేమాతరాన్ని ఆలపిస్తూ సంస్థానాన్ని భారత యూనియన్ లో విలీనం చేయాలనే డిమాండ్ తో, ప్రజల ఆకస్మిక భాగస్వామ్యంతో, ఈ పోరాటం ఒక భారీ ప్రజా ఉద్యమంగా రూపాంతరం చెందింది.

'ఆపరేషన్ పోలో' పేరుతో నాటి కేంద్ర హోంమంత్రి శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ త్వరితగతిన, సమయానుగుణంగా తీసుకున్న చర్యలవల్లే హైదరాబాద్ సంస్థానానికి విమోచనం లభించింది.

నిజాం ఆధీనంలో ఉన్న హైదరాబాద్ సంస్థానంలో ప్రస్తుత తెలంగాణ, మహారాష్ట్రలోని మరఠ్వాడా ప్రాంతం, అందులో ఔరంగాబాద్, బీడ్, హింగోలి, జల్నా, లాతూర్, నాందేడ్, ఉస్మానాబాద్, పర్భనీ జిల్లాలు, ప్రస్తుత కర్ణాటకలోని కలబురగి, బళ్లారి, రాయచూర్, యాద్గిర్ ,కొప్పల్, విజయనగరం, బీదర్ జిల్లాలు ఉన్నాయి.మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా సెప్టెంబర్ 17 ను విమోచన దినంగా జరుపుకుంటున్నాయి.

పేదల అభ్యున్నతే సీఎం జగన్ లక్ష్యం : ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డి

తిరుపతి, సెప్టెంబర్ 5: పేదల అభ్యున్నతే సీఎం జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే భూమన్ కరుణాకర్ రెడ్డి అన్నారు. సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా మూడో వార్డు కార్పొరేటర్ తమ్ముడు గణేష్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఇందులో భాగంగా గడపగడపను సందర్శించి పేరుపేరునా పలకరిస్తూ ఎమ్మెల్యే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అభివృద్ధిని వివరించడంతో పాటు స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా డ్రైనేజీ సమస్య, దోమలు అమ్మ ఒడి, విద్యుత్ ట్రాన్స్ ఫారం ఏర్పాటు చేయాలని కోరారు. సంబంధిత అధికారులకు వెంటనే తెలియజేసి సమస్య పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని ప్రజలకు హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని తెలిపారు. నవరత్నాల పథకాలే కాక ఇతర పథకాల ద్వారా అందరికీ ఇలాంటి చేకూర్చి వారి కుటుంబంలో వెలుగులు నింపుతున్నారన్నారు.

మూడేళ్లలో అందించిన సంక్షేమ పథకాలు లబ్ధిని వివరించడం జరుగుతున్నది అన్నారు. అలాగే అమ్మ ఒడి , ఆసరా చేయూతతో పాటు మరెన్నో సంక్షేమ పథకాలు ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నేరుగా వారి ఖాతాలో నగదు జమ చేస్తున్నది అన్నారు.

ఈ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ శిరీష, వైఎస్ఆర్సిపి నగర అధ్యక్షుడు పాలగిరి ప్రతాపరెడ్డి, కార్పొరేటర్లు రామస్వామి వెంకటేశ్వర్లు, నరసింహ, గంగమ్మ గుడి చైర్మన్ కట్ట గోపి యాదవ్, వై ఎన్ ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

మునిగిన పడవ గంగానదిలో పది మంది గల్లంతు..

బీహార్, సెప్టెంబర్ 5: బీహార్‌లోని పట్నా సమీపంలోని దానాపూర్ వద్ద సుమారు 55 మంది ప్రయాణిస్తున్న పడవ గంగానదిలో బోల్తాపడింది. గంగాహర ద్వీపంలో కూలి పనులు ముగించుకుని సొంతూర్లకు తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగిందని అధికారులు వెల్లడించారు. ఈ ఘటనలో సుమారు పది మంది కనిపించకుండా పోయారని, మిగిలినవారు క్షేమంగా బయటపడ్డారని వెల్లడించారు. గల్లంతైన వారి కోసం నది మొత్తం జల్లెడ పట్టినప్పటికీ ఆచూకీ లభించలేదని చెప్పారు.

కిడ్స్ కాన్వెంట్ స్కూల్లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 5: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలో కిడ్స్ కాన్వెంట్ స్కూల్లో సోమవారం నాడు జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్లో నిర్వహించిన ఒకకార్యక్రమంలో కరస్పాండెంట్ నరాల దేవేందర్ , ప్రిన్సిపాల్ ద రక్షిణావసియా మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి తల్లిదండ్రుల తర్వాత ఉపాధ్యాయులే పూజనీయులు అన్నారు. ప్రతి వ్యక్తిజీవితంలోఉపాధ్యాయులు వెలుగులునింపుతారన్నారు. ఉపాధ్యాయ వృత్తి ఒక ఉన్నతమైన వృత్తి అని పేర్కొన్నారు. తదనంతరం విద్యార్థులు ప్రిన్సిపాల్ , అధ్యాపకులను శాలువాలు మరియు పుష్పగుచ్చాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు , విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజావాణి

మెదక్, సెప్టెంబర్ 5 : నేటినిజం ప్రతినిధి):ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజావాణి కార్యక్రమం చేపట్టడం జరిగిందని, కార్యక్రమ ప్రాధాన్యతను గుర్తించి వచ్చిన విజ్ఞప్తులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని రాజస్వ మండలాధికారి సాయి రామ్ అన్నారు. సోమవారం జిల పౌర సరఫరా అధికారి శ్రీనివాస్ తో కలిసి జిల్లా నలుమూల నుండి భూ సమస్యలు, రెండు పడకల గదుల ఇళ్ల కేటాయింపు తదితర అంశాలకు సంబంధించి 61 విజ్ఞప్తులను స్వీకరించారు. అందులో రెండు పడకల ఇళ్ల కేటాయింపుకై 27 విజ్ఞప్తులు రాగా మిగతా విజ్ఞప్తులు భూ సమస్యలు, పెన్షన్లు, మున్సిపాలిటీ, జిల్లా పంచాయతీ, తదితర శాఖలకు సంబంధించినవి ఉన్నాయి. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని అధికారులకు సూచించారు. విజ్ఞప్తులు కొన్ని ఇలా.. నర్సంపేట మండలం రుస్తుం పేట లో సర్వే నెంబర్ 74 లో 40 ఎకరాల 03 గుంతల నందు గత 80 సంవత్సరాల నుండి మేము కాస్తూ చేస్తుండగా మా ప్రక్క సర్వే నెంబర్ 73 వారు అక్రమంగా ప్రవేశించి దౌర్జన్యం చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవలసినదిగా రాము విజ్ఞప్తి చేయగా టు సర్వే చేయవలసినదిగా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు సూచించారు. ఇంటి నిర్మాణానికి అనుమతి పొందినా పక్కింటి నుండి పోతున్న విద్యుత్ వైర్లు సరిచేయించిన తరువాత నిర్మాణం కొనసాగించవలసిందిగా సర్పంచు వేధిస్తున్నాడని శివ్వంపేట మండలం గోమారం కు చెందిన రేణుక ఫిర్యాదు చేయగా తగు చర్య తీసుకోవలసిందిగా జిల్లా పంచాయతీ అధికారికి సూచించారు. తనకు రెండు పడకల ఇల్లు కేటాయించవలసినదిగా మెదక్ పట్టణానికి చెందిన రేష్మ బేగం, జూకంటి రాధిక లు అభ్యర్థించారు. మెదక్ మునిసిపాలిటీలో దుకాణాల వేలం కై నోటిఫికేషన్ ఇస్తామని ఇంతవరకు చర్యలు తీసుకోకపోవడం వల్ల నిరుద్యోగులం ఇబ్బందులకు గురవుచున్నాము తగు చర్య తీసుకోవలసినదిగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు..

విద్యార్థులకు చదువుతో పాటు వ్యక్తిత్వాన్ని నేర్పేది గురువులే.. జగన్

అమరావతి, సెప్టెంబర్ 5: విద్యార్థులకు చదువుతో పాటు వ్యక్తిత్వాన్ని నేర్పేది గురువులేనని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. విజయవాడలో నిర్వహించిన గురుపూజోత్సవం కార్యక్రమంలో సీఎం జగన్ మాట్లాడుతూ? బతకడం ఎలాగో నేర్పించేది గురువులేనన్నారు. విద్యార్థులు తనకన్నా గొప్పగా జీవించాలని తపించేది గురువేనన్నారు. విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యమిస్తున్నామన్నారు. విద్యాశాఖపై చేసినన్ని సమీక్షలు మరేశాఖపై చేయలేదన్నారు. మన విద్యా వ్యవస్థ ఎలా ఉందో అందరూ ఆలోచించాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ సంస్థల్లో పనిచేస్తున్న టీచర్లందరికీ సీఎం జగన్ శుభాకాంక్షలు తెలిపారు.

కొత్తగా 10వేల మందికి 'ఆసరా'

హైదరాబాద్, సెప్టెంబర్ 5: కూకట్‌పల్లి నియోజకవర్గంలో కొత్త ఆసరా పింఛన్ల పంపిణీకి రంగం సిద్ధమైంది. ఆసరా పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకుని ఎదురు చూస్తున్న పేద ప్రజల కలలు త్వరలోనే నెరవేరనున్నది. గత ఎన్నికల్లో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు 57 సం?లు నిండిన వారితో పాటు వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలలో అర్హులైన వారందరికీ ఆసరా పింఛన్లు అందనున్నాయి. ఆజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా సీఎం కేసీఆర్ కొత్త ఆసరా పింఛన్లను మంజూరు చేయడానికి ఆదేశించిన నేపథ్యంలో జిల్లాల వారీగా.. నియోజకవర్గాల వారీగా ఆసరా పింఛన్లను అందించడానికి అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. లబ్ధిదారులకు ఆసరా పింఛన్లతో పాటు గుర్తింపు కార్డులను నేరుగా అందించనున్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లన్నీ పూర్తి కాగా మరో వారం రోజుల్లో అర్హులైన వారందరి చేతికి ఆసరా పింఛన్లు అందనున్నాయి.

కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఆసరా పింఛన్ల పంపిణీకి జీహెచ్ఎంసీ, రెవెన్యూ యంత్రాంగం కార్యచరణను సిద్ధం చేశారు. నియోజకవర్గంలో 10,173 మందికి కొత్తగా ఆసరా పింఛన్లు మంజూరయ్యాయి. ఇప్పటికే 21,251 మంది ఆసరా పింఛన్లు పొందుతుండగా.. కొత్త వారితో కలిపి నియోజకవర్గంలో 31,424 మందికి ఆసరా పింఛన్లు అందనున్నాయి. కొత్తగా ఆసరా పింఛన్లు మంజూరైన వారిలో 57 నుంచి 64 సం?ల మధ్య వయస్సు గల లబ్ధిదారులు 6,264 మంది ఉన్నారు. వృద్ధాప్య పింఛన్ లబ్ధిదారులు 998, వితంతువులు 2,095, దివ్యాంగులు 630, ఒంటరి మహిళలు 185, ఫైలేరియా ఒకరు ఉన్నారు. వీరందరికీ వార్డుల వారీగా సమావేశాలు నిర్వహించి ఆసరా పింఛన్‌తో పాటు గుర్తింపు కార్డును అందించనున్నారు.

ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లో ఆసరా పింఛన్ల పంపిణీని ప్రారంభించనున్నారు. ఈనెల 6న బోయిన్‌పల్లిలో ప్రత్యేక సమావేశంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేతుల మీదుగా అర్హులైన లబ్ధిదారులకు ఆసరా పింఛన్లు, గుర్తింపు కార్డులను అందించనున్నారు. తర్వాత బాలానగర్, ఫతేనగర్, అల్లాపూర్, మూసాపేట, బాలాజీనగర్, కేపీహెచ్‌బీ కాలనీ, కూకట్‌పల్లి, బేగంపేట వార్డులలో వరుసగా సమావేశాలు నిర్వహిస్తూ ఆసరా పింఛన్లు మంజూరైన వారందరికీ గుర్తింపు కార్డులను పంపిణీ చేయనున్నారు. ఈ మేరకు జీహెచ్ఎంసీ, రెవెన్యూ అధికారులు వార్డుల వారీగా ఆసరా పింఛన్ల లబ్ధిదారులకు సమాచారాన్ని అందిస్తున్నారు.

సమాజంలోని పేదలందరికీ సంక్షేమ ఫలాలను అందిస్తూ సీఎం కేసీఆర్ భరోసా కల్పిస్తున్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 57 సం?లు నిండిన వృద్ధులందరికీ ఆసరా పింఛన్లను అందిస్తున్నారు. గత పాలకులు వృద్ధులకు రూ.200, దివ్యాంగులకు రూ.500 పింఛన్లు ఇచ్చారు. నేడు వృద్ధులు, వితంతువులకు రూ.2016, దివ్యాంగులకు రూ.3016 ఆసరా పింఛన్లు ఇస్తున్నారు. 57 సం?లు నిండిన వృద్ధులతో పాటు కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులకు రేపటినుంచి పింఛన్ల డబ్బులు, గుర్తింపు కార్డులను పంపిణీ చేయడం జరుగుతుంది. వార్డుల వారీగా సమావేశాలు నిర్వహించి అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు, గుర్తింపు కార్డులు ఇవ్వడం జరుగుతుంది.

తిరుమలలో అగ్నిప్రమాదాల నివారణపై దుకాణదారులకు అవగాహన

తిరుమల, సెప్టెంబర్ 5: టీటీడీ విజిలెన్స్ విభాగం ఆధ్వర్యంలో తిరుమలలోని దుకాణాల నిర్వాహకులకు అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు.గ్యాస్ సిలిండర్ల కారణంగా ఎలాంటి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది, ఆ ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, జాగ్రత్తలను టిటిడి విజిలెన్స్ అధికారులతోపాటు ఫైర్ సిబ్బంది వివరించారు.

అన్ని దుకాణాలు, హోటళ్లలో అగ్నిమాపక పరికరాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ వీజీవో బాలిరెడ్డి, ఎవిఎస్వోలు సాయి గిరిధర్, శివయ్య, వీఐలు రమణారెడ్డి, దామోదర్, ఫైర్ సిబ్బంది రాజయ్య, దుకాణదారులు, హోటళ్ల నిర్వాహకులు పాల్గొన్నారు.

ఈవిఎం గోదామును తనిఖీ చేసిన కలెక్టర్ కె.శశంక

మహబూబాబాద్, సెప్టెంబర్ 5: (నేటినిజం ప్రతినిధి): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవిఎం) గోదామును జిల్లా కలెక్టర్ కె.శశంక సోమవారం తనిఖీ చేసారు. ఈవిఎం గోదాము తనిఖీలో భాగంగా ఈవిఎం లు భద్రపరచిన గోదామును, గార్డ్ రిజిష్టర్ ను, సిసి టీవీ పనితీరును జిల్లా కలెక్టర్ కె. శశాంక పరిశీలించారు. భద్రత చర్యలు కట్టుదిట్టంగా ఉండాలని పోలీస్ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు.

అడిషనల్ కలెక్టర్ ఎం. డేవిడ్, ఎలక్షన్ సూపరింటెండెంట్ అనురాధాబాయ్ ఎలక్షన్ డిప్యుటీ సూపరింటెండెంట్ జె.శ్యాం కుమార్,ఆర్అండ్బి ఏఈ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

తిరువనంతపురంలో 30వ దక్షిణాది రాష్ట్రాల కౌన్సిల్ సమావేశానికి కేంద్ర హోం మరియు సహకార శాఖ మంత్రి శ్రీ అమిత్ షా

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5: రానున్న ఓనం పండుగ సందర్భంగా కేరళ ప్రజలకు కేంద్ర హోం, సహకార మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. కేరళ ప్రకృతి సౌందర్యానికి నిలయం, ఓనం కేరళకు మాత్రమే కాకుండా భారతీయ సంస్కృతి లో ప్రధాన పర్వదినం.

ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో గత ఎనిమిదేళ్లలో దక్షిణాది రాష్ట్రాల కౌన్సిల్ స్వరూపం మారిపోవడంతో పాటు కౌన్సిల్‌లు నిర్వహించే సమావేశాల సంఖ్య గణనీయంగా పెరిగింది.

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ ప్రారంభించిన 'హర్ ఘర్ తిరంగ' ప్రచారంలో, పౌరులు తమ రాష్ట్ర, కుల, మత భావాలకు అతీతంగా విశాల జాతీయ స్ఫూర్తి ని ప్రదర్శించారు. వారి ఇళ్ల పై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయడం ద్వారా మన జాతీయ ఐక్యతను చాటడం ద్వారా దేశభక్తి కి అద్భుతమైన ఉదాహరణను చూపించారు.

దేశం యొక్క ఉజ్వల భవిష్యత్తు కోసం రాబోయే పదకొండు నెలల ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో దేశభక్తి స్ఫూర్తిని క్షేత్ర స్థాయికి తీసుకెళ్లడానికి అందరూ కలిసి పనిచేయాలి.

తిరువనంతపురంలో జరిగిన 30వ దక్షిణాది రాష్ట్రాల కౌన్సిల్ సమావేశంలో మొత్తం 26 సమస్యలు చర్చించబడ్డాయి, 9 సమస్యలు పరిష్కరించబడ్డాయి, 17 అంశాలు తదుపరి పరిశీలన కోసం వుంచారు, వీటిలో 9 అంశాలు ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణకు సంబంధించినవి.

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ల మధ్య అపరిష్కృతంగా వున్న సమస్యలను పరస్పరం పరిష్కరించుకోవాలని కేంద్ర హోంమంత్రి కోరారు

ప్రధానమంత్రికి దక్షిణ భారతదేశంతో ప్రత్యేక అనుబంధం ఉంది, అందుకే 2014లో ప్రధానమంత్రి అయిన తర్వాత, శ్రీ నరేంద్ర మోడీ, సాగరమాల ప్రాజెక్టుతో పాటు తీరప్రాంత రాష్ట్రాల అభివృద్ధికి భారీ పోర్టుల ఆధునీకరణ కోసం అనేక పథకాలను ప్రారంభించారు.

2014కు ముందు దక్షిణాది రాష్ట్రాల కౌన్సిల్ సమావేశాలు ఏడాదికి సగటున రెండు సమావేశాలు నిర్వహించగా, ఈ ప్రభుత్వం 2.7కి, స్టాండింగ్ కమిటీ సమావేశాలు సగటున 1.4 సమావేశాలు జరిగేవి, ఈ ప్రభుత్వం దీన్ని కూడా దాదాపు రెట్టింపు కు పెంచి 2.75 సార్లు నిర్వహించింది.

2014కు ముందు దక్షిణాది రాష్ట్రాల కౌన్సిల్ సమావేశాల్లో పరిష్కారమయ్యే సమస్యల శాతం 43 కాగా ఇప్పుడు 64 శాతానికి పెరిగింది.

2006 నుంచి 2013 మధ్య జరిగిన మండల పరిషత్ సమావేశాల్లో 104 సమస్యలు, 2014 నుంచి 2022 వరకు 555 అంశాలపై చర్చించగా, ఇందులో 64 శాతం పరస్పర అంగీకారంతో పరిష్కరించుకున్నారు.

108 ప్రాజెక్టుల విలువ రూ. 76,000 కోట్లు పూర్తి కాగా, 98 ప్రాజెక్టులు రూ. 1,32,000 కోట్లు నిర్మాణంలో ఉన్నాయి మరియు తీర ప్రాంత రాష్ట్రాలకు 'సాగరమాల' కింద రూ. 2 లక్షల కోట్లు ప్రాజెక్టులు అమలు చేస్తున్నారు

ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన కింద నీలి విప్లవం కోసం కోస్తా జిల్లాల సమగ్ర అభివృద్ధికి రూ.7,737 కోట్ల వ్యయం తో మొత్తం 61 ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయి.

2015 నుంచి దక్షిణాది రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాల్లో మత్స్య మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి పథకానికి రూ.4,206 కోట్లు మంజూరు చేశారు.

తమిళనాడు మరియు ఆంధ్రప్రదేశ్‌లలో ఓడరేవులు మరియు మత్స్య పరిశ్రమల కోసం ప్రాథమిక మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి 56 ప్రాజెక్టులకు రూ.2,711 కోట్లు మంజూరు చేయబడ్డాయి.

7,500 కిలోమీటర్ల పొడవైన మన తీరప్రాంతంలో, దాదాపు 4,800 కిలోమీటర్లు దక్షిణాది రాష్ట్రాలలో ఉన్నాయి, దేశంలోని 12 ప్రధాన ఓడరేవులలో 7 ఈ ప్రాంతంలో ఉన్నాయి.

భారతదేశంలోని 3,461 మత్స్యకార గ్రామాలలో, వాటిలో 1,763 దక్షిణాది రాష్ట్రాలలో ఉన్నాయి మరియు సముద్ర ఉత్పత్తుల వాణిజ్యం మరియు ఎగుమతుల పెరుగుదలకు అపారమైన అవకాశం ఉంది.

నదీజలాల పంపకానికి సంబంధించిన సమస్యలకు ఉమ్మడి పరిష్కారాన్ని అన్వేషించాలని దక్షిణ జోనల్ కౌన్సిల్‌లోని అన్ని రాష్ట్రాలకు కేంద్ర హోంమంత్రి పిలుపునిచ్చారు.

దక్షిణాది రాష్ట్రాల జోనల్ కౌన్సిల్ స్టాండింగ్ కమిటీ 12వ సమావేశంలో మొత్తం 89 అంశాలపై చర్చించగా, అందులో 63 అంశాలు పరస్పర అంగీకారంతో పరిష్కరించుకోవడం ఒక ముఖ్యమైన విజయం.

జోనల్ కౌన్సిల్ సమావేశాల ప్రధాన లక్ష్యాలు ? కేంద్రం మరియు రాష్ట్రాల మధ్య వివాదాలు మరియు అంతర్ రాష్ట్ర వివాదాలను పరస్పర ఒప్పందం ద్వారా సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవడం, రాష్ట్రాల మధ్య ప్రాంతీయ సహకారాన్ని ప్రోత్సహించడం, జాతీయ ఉమ్మడి ప్రాముఖ్యత మరియు సమస్యలపై అన్ని రాష్ట్రాలకు మేధోమథనం చేయడానికి ఒక వేదికను అందించడం, రాష్ట్రాల మధ్య సహకారాన్ని బలోపేతం చేయడానికి సహకార వ్యవస్థను ఏర్పాటు చేయడం.

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ టీమ్ ఇండియా భావనను దేశం ముందు ఉంచారు, దేశ సర్వతోముఖాభివృద్ధికి రాష్ట్రాలు కలిసి టీమ్ ఇండియాగా ఏర్పడ్డాయి.

హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ మాదకద్రవ్యాల సమస్యను అత్యంత అప్రమత్తంగా అరికట్టడానికి ప్రయత్నించింది, రాష్ట్రాలు 'నార్కో కోఆర్డినేషన్ సెంటర్ (ఔఆఖీఆ) యొక్క సాధారణ సమావేశాలను జిల్లా స్థాయికి తీసుకెళ్లాలి.

12 లక్షలకు పైగా క్యూ ఆర్ ఆధారిత (ఖిఖీ) పీ వీ సీ (ఖఎఅ) ఆధార్ కార్డులు మత్స్యకారులకు అందించారు, ఇది తీరప్రాంత రాష్ట్రాల మత్స్యకారులను గుర్తించడానికి మాత్రమే కాకుండా, దేశ సముద్ర భద్రతను కూడా బలోపేతం చేస్తుంది.

ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌ల ఏర్పాటు కోసం ఒక విధానాన్ని రూపొందించి రాష్ట్రాలకు పంపారు, తద్వారా శిక్షలు పడే అవకాశాలు పెంచుతుంది.

ప్రతి ఐదు కిలోమీటర్లకు ఒక బ్యాంకు శాఖ ఉండాలన్నదే మోదీ ప్రభుత్వ లక్ష్యం, ఇందుకోసం దక్షిణాది రాష్ట్రాలు తమ తమ ప్రాంతాల్లోని ఐదు కిలోమీటర్ల పరిధిలో ప్రతి గ్రామానికి బ్యాంకింగ్ సౌకర్యాలు కల్పించే దిశగా సహకార బ్యాంకులు శాఖలు విస్తరించేవిధంగా ఒప్పించేందుకు కృషి చేయాలి.

ఈరోజు తిరువనంతపురంలో జరిగిన 30వ దక్షిణాది రాష్ట్రాల కౌన్సిల్ సమావేశానికి కేంద్ర హోం మరియు సహకార శాఖ మంత్రి శ్రీ అమిత్ షా అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి కేరళ, కర్ణాటక, తమిళనాడు ముఖ్యమంత్రులు, పుదుచ్చేరి, అండమాన్ నికోబార్ దీవుల లెఫ్టినెంట్ గవర్నర్‌లు, లక్షద్వీప్ అడ్మినిస్ట్రేటర్, దక్షిణ జోనల్ కౌన్సిల్ రాష్ట్రాల ముఖ్య కార్యదర్శులు, కేంద్ర హోంశాఖ కార్యదర్శి, ఇంటర్ స్టేట్ కౌన్సిల్ సెక్రటేరియట్ సెక్రటరీలు హాజరయ్యారు. మరియు రాష్ట్ర మరియు కేంద్ర మంత్రిత్వ శాఖలు మరియు వివిధ శాఖల సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

కేంద్ర హోం మరియు సహకార మంత్రి తన ప్రారంభ ఉపన్యాసం లో ప్రకృతి అందాలకు నిలయమైన కేరళ ప్రజలకు 'ఓనం' శుభాకాంక్షలు తెలిపారు. ఓనం కేరళకే కాకుండా భారతీయ సంస్కృతికి ప్రధానమైన పండుగ అని అన్నారు. ఈ సంవత్సరం ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ సంవత్సరంగా జరుపుకుంటున్నందున దేశ చరిత్రలో ఈ సంవత్సరం చాలా ముఖ్యమైనదని శ్రీ అమిత్ షా అన్నారు. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ ప్రారంభించిన 'హర్ ఘర్ త్రివర్ణ' ప్రచారంలో దేశప్రజలు తమ రాష్ట్ర, కులం, మతాలకు అతీతంగా జాతీయ స్ఫూర్తి తో తమ ఇళ్లపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి ఐక్యతకు, దేశభక్తికి అద్భుతమైన ఉదాహరణగా నిలిచారని ఆయన అన్నారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌ను జరుపుకున్నందుకు అన్ని రాష్ట్రాలకు శ్రీ షా కృతజ్ఞతలు తెలిపారు. దేశ ఉజ్వల భవిష్యత్తు కోసం, రానున్న పదకొండు నెలల ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో ఈ దేశభక్తి స్ఫూర్తిని క్షేత్ర స్థాయి లో తీసుకురావడానికి అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ నాయకత్వంలో గత ఎనిమిదేళ్లలో జోనల్ కౌన్సిల్‌ల స్వరూపం మారిపోయిందని, సమావేశాల సంఖ్య గణనీయంగా పెరిగిందని కేంద్ర హోంమంత్రి తెలిపారు. 2014కు ముందు జోనల్ కౌన్సిల్‌సమావేశాలు ఏడాదికి సగటున రెండు సమావేశాలు నిర్వహించేవారని, దానిని ఈ ప్రభుత్వం 2.7కు పెంచింది. స్టాండింగ్ కమిటీల సమావేశాలు సగటున 1.4 ఉండగా, ఈ ప్రభుత్వం కూడా దాదాపు రెట్టింపు చేసి 2.75కు చేరుకుంది. 2014కు ముందు జోనల్ కౌన్సిల్‌సమావేశాల్లో పరిష్కారమయ్యే సమస్యల శాతం 43 కాగా ఇప్పుడు 64 శాతానికి పెరిగింది. 2006 నుంచి 2013 మధ్య జోనల్ కౌన్సిల్ సమావేశాల్లో 104 సమస్యలు, 2014 నుంచి 2022 వరకు 555 సమస్యలపై చర్చించగా, ఇందులో 64 శాతం పరస్పర అంగీకారంతో పరిష్కరించుకున్నారు. 9 తీరప్రాంత రాష్ట్రాలు, 4 రాష్ట్రాలు మరియు 3 కేంద్రపాలిత ప్రాంతాలలో 4 జోనల్ కౌన్సిల్‌లో సభ్యులుగా ఉన్నాయని, అంటే మొత్తం 7,500 కిలోమీటర్ల పొడవైన తీరప్రాంతంలో, దాదాపు 4,800 కిలోమీటర్ల తీరప్రాంతంలో ఈ రాష్ట్రాల పరిధిలోకి వస్తుందని ఆయన చెప్పారు. భారతదేశంలోని 12 ప్రధాన ఓడరేవులలో 7 ప్రధాన ఓడరేవులు ఈ ప్రాంతంలో ఉన్నాయని శ్రీ షా చెప్పారు. దీనితో, ఇప్పుడు భారతదేశంలోని మొత్తం 3,461 మత్స్యకార గ్రామాలలో, 1,763 మత్స్యకార గ్రామాలు ఈ తీరప్రాంత పరిది లో ఉన్నాయి మరియు సముద్ర ఉత్పత్తుల వాణిజ్యం మరియు ఎగుమతి పెరగడానికి అపారమైన అవకాశం ఉంది.

ప్రధానమంత్రికి దక్షిణ భారతదేశంతో ప్రత్యేక అనుబంధం ఉందని, అందుకే 2014లో ప్రధానమంత్రి అయిన తర్వాత శ్రీ నరేంద్ర మోదీ సాగరమాల ప్రాజెక్ట్‌తో పాటు తీర ప్రాంత అభివృద్ధికి భారీ ఓడరేవుల ఆధునీకరించే అనేక పథకాలను ప్రారంభించారని శ్రీ అమిత్ షా అన్నారు. వీటిలో 108 ప్రాజెక్టులు రూ. 76,000 కోట్లు పూర్తి కాగా, 98 ప్రాజెక్టులు రూ. 13,2000 కోట్లు వ్యయమయ్యే ప్రాజెక్టులు ఈ రాష్ట్రాలలో అమలులో ఉన్నాయి. ఇలా మొత్తం ప్రాజెక్టుల్లో రూ. తీరప్రాంత రాష్ట్రాలకు సాగరమాల కింద 2,00,000 కోట్ల ప్రాజెక్టులు అమలు చేస్తున్నారు. మొత్తంగా 7,737 కోట్లు వ్యయమయ్యే 61 ప్రాజెక్టులు అమలులో ఉన్నాయని తెలిపారు.

నీలి విప్లవం కోసం కోస్తా జిల్లాల సమగ్ర అభివృద్ధికి 7,737 కోట్లు ఖర్చు తో ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజనను అమలు చేస్తున్నారు. 2015 నుంచి దక్షిణాది రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్నాటక, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలలో మత్స్య పరిశ్రమ మౌలిక సదుపాయాల అభివృద్ధి (ఫిషరీస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ స్కీమ్) కోసం రూ. 4,206 కోట్లు మంజూరయ్యాయి. తమిళనాడు మరియు ఆంధ్రప్రదేశ్‌లలో 56 ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. రాష్ట్రాలలో ఓడరేవులు మరియు మత్స్య పరిశ్రమల ప్రాథమిక మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూ. 2,711 కోట్లు నిధులు కేటాయించారు

ఈరోజు తిరువనంతపురంలో జరిగిన 30వ దక్షిణాది జోనల్ కౌన్సిల్ సమావేశంలో 26 అంశాలపై చర్చించామని, 9 సమస్యలు పరిష్కరించామని, 17 అంశాలను తదుపరి పరిశీలనకు ఉంచామని, అందులో 9 అంశాలు ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణకు సంబంధించినవని కేంద్ర హోంమంత్రి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ తమ పెండింగ్ సమస్యలను పరస్పర అవగాహన తో చర్చల ద్వారా పరిష్కరించాలని శ్రీ షా కోరారు, ఇది వారి రాష్ట్రాల ప్రజలకు ప్రయోజనం చేకూర్చడమే కాకుండా మొత్తం దక్షిణ ప్రాంతం యొక్క సర్వతోముఖాభివృద్ధికి దారి తీస్తుంది. కౌన్సిల్‌లోని అన్ని సభ్యరాష్ట్రాలు నీటి పంపిణీకి సంబంధించిన సమస్యలకు ఉమ్మడి పరిష్కారాన్ని కనుగొనాలని ఆయన పిలుపునిచ్చారు. తన స్టాండింగ్ కమిటీ 12వ సమావేశంలో మొత్తం 89 అంశాలపై చర్చించామని, ఇందులో 63 అంశాలు పరస్పర ఒప్పందం ద్వారా పరిష్కరించుకోవడం గొప్ప విజయమని శ్రీ షా చెప్పారు

కేంద్ర, రాష్ట్రాలు, అంతర్రాష్ట్రాల మధ్య పరస్పర ఒప్పందం ద్వారా వివాదాలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవడం, రాష్ట్రాల మధ్య ప్రాంతీయ సహకారాన్ని పెంపొందించడం, అన్ని రాష్ట్రాలకు మేధోమథనానికి వేదికను అందించడం, ఉమ్మడి జాతీయ ప్రాముఖ్యత ఉన్న సమస్యలపై మరియు అన్ని రాష్ట్రాల మధ్య సహకారాన్ని బలోపేతం చేయడానికి సహకార వ్యవస్థను ఏర్పాటు చేయడం వంటివి జోనల్ కౌన్సిల్ సమావేశం యొక్క ప్రధాన లక్ష్యాలని కేంద్ర హోం మరియు సహకార మంత్రి తెలిపారు. దేశ సర్వతోముఖాభివృద్ధి కోసం, ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ టీమ్ ఇండియా భావనను దేశం ముందు ఉంచారని, అన్ని రాష్ట్రాలు కలిసి టీమ్ ఇండియాను ఏర్పాటు చేశాయని శ్రీ షా అన్నారు.

నార్కోటిక్స్ సమస్యను అరికట్టేందుకు హోం మంత్రిత్వ శాఖ అత్యంత కఠినంగా వ్యవహరించిందని శ్రీ అమిత్ షా తెలిపారు. అన్ని రాష్ట్రాల నుంచి ఎన్‌సీఓఆర్‌డీ సమావేశాలు నిర్వహించి నార్కోటిక్స్ సమస్యను అరికట్టేందుకు కార్యాచరణను జిల్లా స్థాయికి తీసుకెళ్లాలని ఆయన నొక్కి చెప్పారు. 12 లక్షల మందికి పైగా మత్స్యకారులకు క్యూ ఆర్ ఆధారిత (ఖిఖీ) పీ వీ సీ (ఖఎఅ) ఆధార్ కార్డులు (క్యూఆర్ ఎనేబుల్డ్ పివిసి ఆధార్ కార్డులు) అందించినట్లు శ్రీ షా తెలియజేశారు. తద్వారా ఇవి తీరప్రాంత రాష్ట్రాల మత్స్యకారులకు గుర్తింపు కోసమే కాకుండా తీరప్రాంత భద్రత కూడా పటిష్టం కానుంది. ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌ల ఏర్పాటుకు సంబంధించిన విధానాన్ని రూపొందించి రాష్ట్రాలకు పంపినట్లు హోంమంత్రి తెలిపారు. దీంతో శిక్షల సంఖ్య పెరుగుతుంది. ప్రతి ఐదు కిలోమీటర్లకు ఒక బ్యాంకు శాఖ ఉండాలన్నదే మోడీ ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకోసం దక్షిణ మండల కౌన్సిల్‌లోని సభ్య రాష్ట్రాలు తమ పరిధిలోని ఐదు కిలోమీటర్ల పరిధిలో ఉన్న ప్రతి గ్రామానికి బ్యాంకింగ్ సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేయాలని, సహకార సంఘ బ్యాంకులను ఒప్పించి బ్యాంకులు శాఖలను తెరవాలి. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను నేరుగా లబ్ధిదారులకు (ఆఐ) ద్వారా అందజేయడంలో ఇది సహాయపడుతుంది.

మత్స్యకారుల అభివృద్ధికి పెద్దపీట : మంత్రి గంగుల

కరీంనగర్ , సెప్టెంబర్ 5:రాష్ట్రంలో మత్స్యరంగానికి ఊపిరిపోసిన ఘనత సీఎం కేసీఆర్ దేనని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. సోమవారం కరీంనగర్ లోని మానేరు జలాశయంలో మంత్రి గంగుల కమలాకర్, ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ వినోద్ కమార్, జడ్పీ చైర్ పర్సన్ కనుమల విజయ, నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, సుడా చైర్మన్ జి. నీ రామకృష్ణారావు, చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మత్స్య సంపదను పెంచేందుకు మానేరు డ్యాంలో చేప పిల్లలను వదలడం జరిగిందన్నారు. సీఎం కేసీఆర్ అన్నివర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తున్నారన్నారు. మత్స్యకారులకు జీవనోపాధి కల్పించేందుకు చెరువుల్లో ఉచితంగా చేపపిల్లలను విడుదల చేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమం, అభివృద్ధికి ఎంతో కృషిచేస్తున్నదన్నారు.

దేశ అద్భుత పురోగతికి ఉపాధ్యాయులే కారణం: మంత్రి జగదీష్ రెడ్డి

సూర్యాపేట, సెప్టెంబర్ 5: స్వాతంత్ర్య ఉద్యమంలో ఉపాధ్యాయులపాత్ర గణనీయమైనదని మంత్రి జగదీష్ రెడ్డి అన్నారు. దేశ రెండో రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్.. రాష్ట్రపతిగా కాకుండా ఉపాధ్యాయ వృత్తికే ప్రాధాన్యమిచ్చిన అంశాన్ని గుర్తుచేశారు. గురుపూజోత్సవాన్ని పురస్కరించుకుని సూర్యాపేట పట్టణంలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో మంత్రి జగదీష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ.. సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించే ఉపాధ్యాయుడి పేరుతో ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవడం మన సంస్కృతిలో అంతర్భాగమైందన్నారు.

స్వాతంత్ర్యానికి పూర్వం విద్య అందుబాటులో ఉండక పోవడం, ప్రజల మధ్య అంతరాలు సృష్టించడం వంటి పరిణామాల నేపథ్యంలో చిన్నచిన్న దేశాలు కూడా భారత్‌పై దండయాత్ర చేశాయన్నారు. విద్య లేమితోనే దేశం పరాయి పాలకుల వశమైందని పేర్కొన్నారు. అలాంటి సమయంలో ఉపాధ్యాయులు కేవలం తరగతి గదులకే పరిమితం కాకుండా స్వాతంత్ర్య సంగ్రామంలో వారు పోషించిన పాత్ర శ్లాఘనీయమైందని కొనియాడారు. నాటి నుంచి నేటి వరకు విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించి వారిలో సృజనాత్మకను వెలుగులోకి తెవడంతోనే దేశం అద్భుత పురోగతి సాధిస్తున్నదని చెప్పారు.

సంక్షేమంలో తెలంగాణ దేశానికే ఆదర్శం

హైదరాబాద్, సెప్టెంబర్ 5: దేశాన్ని సాకే స్థాయికి తెలంగాణ రాష్ట్రం ఎదిగిందని, బీజేపీ పాలిత ప్రాంత రాష్ట్రాల్లో అభివృద్ధి శూన్యమని, ఆసరా పింఛన్లతో ప్రతి పేద కుటుంబంలో సీఎం కేసీఆర్ పెద్దకొడకయ్యాడని కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. ఆదివారం జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని డీఎంఎఫ్‌టీ నిధులు రూ. 2.5 కోట్లతో 3, 19, 20, 21, 25 డివిజన్‌ల్లో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన, 9, 22 డివిజన్‌లో సీసీ రోడ్లను,28వ డివిజన్‌లో బస్తీ దవాఖానను మేయర్ మేకల కావ్య, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు. అనంతరం ఓ ఫంక్షన్‌హాల్‌లో ఆస

సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన కుంజ రాజేశ్వర్ రావు

ములుగు , సెప్టెంబర్5: (నేటినిజం ప్రతినిధి): ఈ రోజు ములుగు జిల్లా కేంద్రములో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారత మాజీ రాష్ట్రపతి,తత్వవేత్త డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.

పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుంజ రాజేశ్వర్ రావు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ భారత దేశానికి చేసిన సేవలను,భారత విద్యారంగ ఘనతను ప్రపంచ స్థాయికి తీసుకువెళ్లి దేశ కీర్తి ప్రతిష్టలను పెంపొందించిన తీరును కొనియాడారు.గురువు యొక్క ప్రాధాన్యతను,గురువు,విద్యార్థుల సాంగత్య ప్రాముఖ్యతను వివరించారు.ఈ గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల విద్యార్థినీ,విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మొలుగూరి రమేష్,ఉప్పుతల ప్రసాద్, చల్లగురుగుల మల్లయ్య, బూత్కూరి శ్యామ్ సుందర్ రెడ్డి,అందె రమాదేవి,శ్రీరాముల శ్రీనివాసరావు,భూక్య సరిత, సుతారి మురళీధర్,ముదుంబ వెంకటరమణ మూర్తి,పూసం శ్రీదేవి,రాయబారపు దీప్తి,కొత్త వెంకటేష్ పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమం

మెదక్, సెప్టెంబర్ 5 : నేటినిజం ప్రతినిధి): సమాజ నిర్మాణానికి ఆద్యుడు, అందరికీ ప్రేరణ కలిగించేవాడు ఉపాధ్యాయుడని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సోమవారం కలెక్టరేట్ లోని ఆడిటోరియం లో ఏర్పాటు చేసిన ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసిన అనంతరం జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మనమీనాడు ఐ.ఏ.ఎస్., ఐ.పి.ఎస్. వంటి ఉన్నత శిఖరాలలో ఉన్నామంటే అది ఉపాధ్యాయుడు మనకు నేర్పిన విజ్ఞానం, క్రమశిక్షణ అని అన్నారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, సమాజంలో ఉపాధ్యాయుడికి ఎంతో గౌరవముందని, సమాజ నిర్మాణానికి పునాది పాఠశాలలు, ఉపాధ్యాయులేనని, వ్యవస్థ ఉన్నంతకాలం ఉపాధ్యాయవృత్తికి ప్రత్యామ్నాయం లేదని అన్నారు. నేను ఈ స్థాయికి రావడానికి పాఠశాల నుండి గురువుల ప్రోత్సాహం మరువలేనిదని అన్నారు.

మంచి విద్యాబుద్ధులతో పాటు క్రమ శిక్షణ గల వ్యక్తులుగా సమాజానికి భావి భారత పౌరులను అందిస్తున్న ఉపాధ్యాయ వర్గానికి ఈ సందర్భంగా ఆమె కృతజ్ఞతలు తెలిపారు.ఉపాధ్యాయ వర్గానికి ఆమె అభినందనలు తెలిపారు. సమయపాలన పాటిస్తూ అంకిత భావంతో పనిచేసే ఉపాధ్యాయ వృత్తి అంటే సర్వేపల్లి రాధాకృష్ణన్ కు ఎంతో ఇష్టమని, తన జన్మదినాన్ని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవాలని కోరాడంటే ఆయనకు ఆ వృత్తిపై ఉన్న గౌరవం, వారి ఉద్దేశాలు, ఆశయాలను మనం అర్థం చేసుకోవాలని అన్నారు.

వారి మాటకు మరింత విలువిచ్చి బాధ్యతతో పనిచేస్తూ విద్యారంగంలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆమె కోరారు. నేడు ప్రపంచ స్థాయిలో బోధన రంగానికి ఎంతో విలువిస్తున్నారని, విద్యాపరంగా ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎంపిక చేసిన 64 మంది ఉత్తమ ఉపాధ్యాయులను జ్ఞాపికతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి రమేష్ కుమార్, జిల్లా సైన్స్ అధికారి రాజి రెడ్డి, సెక్టోరల్ అధికారి సుభాష్, ఏం.ఈ.ఓ.లు బుచ్చయ్య నాయక్, నీలకంఠం, సహాయ సంచాలకులు శంకర్, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నేడు గణేష్ మండపం వద్ద మహా అన్నదాన కార్యక్రమం

ములుగు , సెప్టెంబర్5: (నేటినిజం ప్రతినిధి): ఈ రోజు ములుగు జిల్లా కేంద్రములో ములుగు మిత్ర యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో శ్రీనివాస కాలనీలో నిర్వహించబడుతున్న శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నేడు గణేష్ మండపం వద్ద మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ యొక్క మహా అన్నదాన కార్యక్రమం శ్రీనివాస కాలనీకి చెందినటువంటి అజ్మీర సంధ్య కిషోర్ నాయక్ గార్లు ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ములుగు రెండవ ఎస్సై లక్ష్మారెడ్డి గారు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల్లోకల్లా అన్నదానం మహా గొప్పదని అన్నారు .ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు వినాయక్, వెంకటేష్ ,శ్రావణ్, కిషోర్, రాజు రంజిత్ ,వివేక్ ,అజయ్, నరేష్ వంశీ, సందీప్, సచిన్, జస్వంత్ ప్రవీణ్ శ్రీనివాస కాలనీ మరియు ప్రగతి కాలనీ వాసులు మరియు భక్తులు పాల్గొన్నారు

నెరవేరుతున్న దశాబ్దాల కల.. 6న సంగం, నెల్లూరు బ్యారేజీల ప్రారంభోత్సవం

అమరావతి, సెప్టెంబర్ 5: పెన్నానదిపై నిర్మించిన మేకపాటి గౌతంరెడ్డి సంగం బ్యారేజ్, నెల్లూరు బ్యారేజ్ కమ్ బ్రిడ్జి ప్రారంభోత్సవానికి ముస్తాబవుతున్నాయి. ఈనెల 6న రెండు బ్యారేజీలను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభించి జాతికి అంకితం చేయనున్నారు. బ్రిటీష్ హయాంలో 140 ఏళ్ళ క్రితం నిర్మించిన సంగం బ్యారేజ్ శిధిలావస్థకు చేరుకోవటంతో పునర్నిర్మాణం కోసం కొన్ని దశాబ్దాలుగా ప్రజలు ఎదురుచూస్తున్నారు. 1882-83లో బ్రిటీష్ బ్రిటీష్ప్రభుత్వం పెన్నా నదిపై 0.9 మీటర్ల ఎత్తున సంగం బ్యారేజిని నిర్మించింది. 1886 నుంచి ఈ ఆనకట్ట ద్వారా పెన్నా డెల్టా, కనుపూరు, కావలి కాలువల పరిధిలోని భూములకు సాగు నీరందించింది. కాలక్రమంలో బ్యారేజి పూర్తిగా దెబ్బతింది. స్థిరీకరించిన ఆయకట్టులో పది శాతం భూములకు కూడా నీళ్ళందించే పరిస్థితి లేకుండా పోయింది. సంగం పరీవాహక ప్రాంతంలోని భూములకు మరో నీటి వనరు అందుబాటులో లేకపోవటంతో భూములన్నీ బీడువడ్డాయి. ఆ ప్రాంతంలోని అనేక గ్రామాలు వలసపోయాయి. ఈ నేపథ్యంలో ఎన్నో ఆందోళనలు.. మరెన్నో అడ్డంకులు.. శంఖుస్థాపన అయినా ఏళ్ళ తరబడి ముందుకు సాగని పనులు.. సంగం బ్యారేజి నిర్మాణం ఒక అడుగు ముందుకూ, రెండడుగులు వెనక్కి నడిస్తున్న క్రమంలో గడిచిన మూడేళ్ళుగా పనుల్లో వేగం పుంజుకుంది. సీఎం జగన్మోహన్ రెడ్డి సహకారంతో దివంగత మాజీ మంత్రి మేకపాటి గౌతంరెడ్డి సంగం బ్యారేజి నిర్మాణాన్ని పూర్తి చేయటం తన ప్రధాన లక్ష్యంగా చేసుకుని పనిచేశారు. గౌతంరెడ్డి అకాల మరణం తరువాత ప్రభుత్వం బ్యారేజి పనులను మరింత వేగవంతం చేసింది. ఆయన సేవలకు గుర్తుగా మేకపాటి గౌతంరెడ్డి సంగం బ్యారేజిగా పేరు మారుస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. నిర్మాణ పనులన్నిటినీ పూర్తి చేసుకున్న బ్యారేజిని ఈనెల 6న సీఎం ప్రారంభించనున్నారు. సంగం బ్యారేజి నిర్మాణం వల్ల 3.85 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగు నీరందుతుంది. పెన్నా డెల్టాలోని 2.47 లక్షల ఎకరాలతో పాటు కనుపూరు కాల్వ పరిధిలో 63 వేలు, కావలి కాలువ కింద 75 వేల ఎకరాలు.. మొత్తం 3.85 లక్షల ఎకరాల భూములు సస్యశ్యామలమవుతాయని అధికారులు చెబుతున్నారు. సంగం బ్యారేజి నిర్మాణం వల్ల వరదల సమయంలో పెన్నానది పొంగి పొర్లి నెల్లూరుకు పొంచి ఉన్న ముంపు సమస్య కూడా పరిష్కారమయినట్టేనని జలవనరుల శాఖ ఇంజనీరింగ్ నిపుణులు అంటున్నారు. సంగం బ్యారేజీలో 0.45 టీఎంసీల నీటిని స్థిరంగా నిల్వ ఉంచే అవకాశం ఉంది. దీని వల్ల భూగర్భ జలాల నీటి మట్టం పెరిగి సమీప గ్రామాల్లో తాగునీటి ఎద్దడి సమస్య కూడా పరిష్కారమవుతుందని అంచనా. సంగం బ్యారేజి నిర్మాణంలో భాగంగా బ్రిడ్జిని కూడా నిర్మించటంతో నెల్లూరు జిల్లాలోని సంగం, పొదలకూరు మధ్య అనేక గ్రామాల రాకపోకలు కూడా మరింత సులభతరం కానున్నాయి.

నెల్లూరులో పెన్నాపై మరో బ్యారేజి..

నెల్లూరు నగరం మీదుగా ప్రవహించే పెన్నా నదిపై ఇప్పటికే ఉన్న పాత వంతెనకు అత్యంత సమీపంలో నిర్మించిన మరో బ్యారేజి కమ్ బ్రిడ్జిని కూడా ఈనెల 6న సీఎం ప్రారంభించనున్నారు. 2008లో ప్రారంభించిన బ్రిడ్జి నిర్మాణ పనులు అనేక అవరోధాలను దాటుకుంటూటూ 14 ఏళ్ళ తరువాత పూర్తయ్యాయి. గతంలో ప్రారంభించి అసంపూర్తిగా మిగిలిపోయిన పనుల కోసం ప్రభుత్వం రూ 77.37 కోట్లను కేటాయించి నిర్మాణాన్ని వేగవంతం చేసింది. నెల్లూరు బ్యారేజి వల్ల 72 గ్రామాల పరిధిలోని 99,525 ఎకరాలకు సాగు నీరందటమే కాకుండా నెల్లూరు-కోవూరు రహదారిలో ఏళ్ళ తరబడి ఎదుర్కొంటున్న ట్రాఫిక్ చిక్కుముడులు తొలగిపోనున్నట్టు అధికారులు చెబుతున్నారు.

పకడ్బందీగా ఏర్పాట్లు..

సంగం, నెల్లూరు బ్యారేజీల ప్రారంభోత్సవానికి సీఎం వస్తున్నందున అధికార యంత్రాంగం భారీ ఏర్పాట్లు చేస్తోంది. 6న మంగళవారం ఉదయం 10.40 గంటలకు సంగం చేరుకోనున్న సీఎం బ్యారేజీని సందర్శించి పైలాన్ ఆవిష్కరించనున్నారు. అనంతరం రిమోట్ కంట్రోల్ ను ఉపయోగించి గేట్లను ఎత్తి బ్యారేజిని ప్రారంభించనున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి, మాజీ మంత్రి మేకపాటి గౌతంరెడ్డి విగ్రహాలను కూడా ఆవిష్కరించనున్నారు. అనంతరం కలిగిరి రోడ్డు మార్గంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడి నెల్లూరు బయలు దేరి వెళ్ళనున్నారు. నెల్లూరు బ్యారేజీ ప్రారంభోత్సవం అనంతరం తాడేపల్లికి బయలు దేరనున్నారు. సీఎం రాక సందర్భంగా జిల్లా కలెక్టర్ కేవీఎన్ చక్రధర్ బాబు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

మదర్ థెరిసా సేవలు వెలకట్టలేనివి : మంత్రి ఎర్రబెల్లి

వరంగల్, సెప్టెంబర్ 5: నిరుపేదలకు, అనాథలకు మదర్ థెరీసా చేసిన సామాజిక సేవ ఎంతో గొప్పదని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. కాజీపేట ఫాతిమా సెంటర్ లో కేథడ్రల్ చర్చి ఆధ్వర్యంలో జరిగిన మదర్ థెరీసా 25వ వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..ఎంతోమంది కుష్టురోగులకు, వృద్ధులకు, అనాథలకు, పేదలకు, వ్యాధిగ్రస్తులకు నిస్వార్థ సేవలందించిన గొప్ప మానవా మూర్తి మదర్ థెరిసా అన్నారు. తన జీవితాంతం సామాజికసేవలనే గడిపారన్నారు. ప్రతి ఒక్కరు మదర్ థెరిసాను ఆదర్శంగా తీసుకొని సమాజ సేవలో పాల్గొనాలని మంత్రి పిలుపునిచ్చారు.

ఇంకా ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలే దర్శనం!

హైదరాబాద్, సెప్టెంబర్ 5: వినాయక చవితి పండుగ అంటే.. పూలు పండ్లు.. పత్రితోనే పూజలు.. అయినా ఈసారి కూడా నిలువేళ్లా రసాయనాలతో కూడిన వినాయకుల విగ్రహాలే రాష్ట్రంలో ఎక్కువగా కొలువు తీరాయి. మట్టి ప్రతిమలపై అంతగా ప్రచారం లేక పోవడంతో భక్తులు పీఓపీ విగ్రహాలనే పూజించారు. కొన్నేళ్లుగా మట్టి వినాయకులను పూజించాలని ప్రభుత్వం ప్రచారం చేస్తోంది.

గతంలో కంటే కొంత పరిస్థితి మెరుగైనా ఇంకా పీఓపీ ప్రతిమలు, విగ్రహాలే దర్శనమిస్తున్నాయి. ఇంకా ప్రజల్లో చైతన్యం పెరగాలి, మట్టి గణపతులనే పూజించాలి. ఇండ్లలో పూజలు చేసే వారు మాత్రం కొంతమేర మట్టి గణపతులను ఏర్పాటు చేసుకున్నారు. ఈ ఏడు కొవిడ్ తీవ్రత తక్కువగా ఉండడంతో వినాయక వమేడ్చల్ జిల్లాలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుపుకొన్నారు. ఐదు అడుగుల నుంచి 10 అడుగుల వరకు వివిద ఆకారాల్లో గణనాథులను కొలువులు దీర్చారు. ఎక్కడ చూసినా విబిన్న రూపాల్లో కలర్ ఫుల్గా లంబోధరులు కనువిందు చేస్తున్నాడు. ఈ మండపాల్లో ఆధ్యాత్మిక శోభ ఉట్టి పడేలా గణనాథులను మండపాల్లో కొలవులు దీర్చారు. చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు ఎలాంటి తారతమ్యాలు లేకుండా ప్రతీ ఒక్కరు అత్యంత ఇష్టంతో ఆహ్లాదంగా జరుపుకొనే పండుగ వినాయకచవితి. విఘ్నాలకు అధిపతి వినాయకుడు కావడంతో ఈ పండుగను జనం ఎంతో బక్తిశ్రద్ధలతో జరుపుకొంటారు. మండపాల్లో గణపతి ప్రతిమను ఏర్పాటు చేసిన నుంచి తొమ్మిది రోజుల పాటు అత్యంత వైభవంగా జరుపు కోవడం ఈ పండుగకు ఉన్న ప్రత్యేకత. ప్రతి ఏడాది వినాయ పందిళ్ల ఏర్పాటు పెరుగుతూనే ఉన్నాయి.

స్వచ్ఛ గురుకులం వారోత్సవాలు ప్రారంభించిన మంత్రి సత్యవతి , కలెక్టరు శశాంక.

మహబూబాబాద్, సెప్టెంబర్ 5: (నేటినిజం ప్రతినిధి): రాష్ట్రంలో గత ఏడేళ్ళలో గురుకుల విద్య అభివృద్ధికి కోట్లాది రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసిందని దీనిలో భాగంగా గురుకులాల సంఖ్యను 183 కు పెంచుకున్నామని 22 డిగ్రీ కాలేజీలు 332 ఆశ్రమ పాఠశాలలు నిర్వహిస్తున్నామని రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి సత్యవతి రాథోడ్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "స్వచ్ఛ గురుకులం" కార్యక్రమాన్ని గిరిజన సంక్షేమ గురుకుల బాలుర రెసిడెన్షియల్ పాఠశాల, సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలల్లో జిల్లా కలెక్టర్ కె. శశాంక తో కలిసి మంత్రి ప్రారంబించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ నెల 5వ తేది నుంచి 11 వ తేది వరకు నిర్వహించే స్వచ్ఛ గురుకులం వారోత్సవాల లో విద్యార్థులు తమ విద్యాలయాల పరిసరాల పరిశుభ్రతను పాటించాలని దీనిలో భాగంగా తమ విద్యాలయాలలో ఏడు రోజుల పాటు నిర్వహించే స్వచ్ఛ గురుకులం కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో చేపట్టి ప్రత్యేక మార్పు తేవాలని మంత్రి అన్నారు.

గురుకులాల సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు చేస్తామని దీనిలో భాగంగా మహబూబాబాద్ గురుకులానికి కోటి రూపాయలు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. గురుకుల విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు తల్లితండ్రుల పాత్రను కూడా పోషించాలని, విద్యార్థుల భవిష్యత్తు కొరకు సమర్ధవంతంగా పని చేయాలని అన్నారు. గురుకుల విద్యార్థులకు తరచుగా ఆరోగ్య పరిక్షలు నిర్వహించి వారి ఆరోగ్య విషయాలను తల్లిదండ్రులకు తెలియజేయాలని ఉపాధ్యాయులకు మంత్రి ఆదేశించారు. విద్యార్థుల తల్లిదండ్రు లతోప్రతి మూడు నెలలకు ఒకసారి సమావేశాలు నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. అదేవిధంగా విద్యార్థుల ఆహార విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్ని విద్యా సంస్థలలో మిషన్ భగీరథ నీటి సరఫరా ఉండాలని మంత్రి అన్నారు. వారం రోజుల పాటు చేపట్టనున్న స్వచ్ఛ గురుకుల ద్వారా విద్యాలయాలు అన్ని పరిశుభ్రత, పచ్చదనంతో వెల్లివిరియాలని మంత్రి అన్నారు.

జిల్లా కలెక్టర్ కె.శశాంక మాట్లాడుతూ స్వచ్ఛత పట్ల విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే అవగాహన పెంపొందినీచుకోవాలన్నారు. మన ఇంటిని ఏ విధంగా అయితే పరిశుభ్రంగా ఉంచుకుంటామో అదేవిధంగా పాఠశాలను కూడా ఉంచాలని కలెక్టర్ అన్నారు. వాతావరణ పరిస్థితులు, అకాల వర్షాలు వల్ల విద్యాలయ ఆవరణలు అపరిశుభ్రంగా ఉంటాయని స్వచ్ఛతా గురుకులం కార్యక్రమం ద్వారా పచ్చదనం పనులు చేపట్టాలని వారం రోజుల పాటు నిర్దేశించిన కార్యక్రమాలను ఉపాధ్యాయులు, విద్యార్థులు, అధికారులు ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరు భాగస్వాములై స్వచ్ఛ గురుకులం కార్యక్రమంను విజయవంతం చేసి రాష్ట్ర స్థాయి లో అవార్డు లను సాధించాలని కలెక్టర్ అన్నారు.

మహబూబాబాద్ శాసన సభ్యులు బానోత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదువుకోవాలని ప్రతి విద్యార్థి లక్ష్యం,ఆశయం కలిగి . ఉండాలన్నారు. రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థుల విద్యాబోధనకు గాను ఒక్కొక్క విద్యార్థిపై లక్షా 20వేల రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేస్తున్నదని ఆయన అన్నారు. స్వచ్ఛ గురుకులం కార్యక్రమం నిర్దేశించుకున్న విధంగా వారం రోజుల పాటు పరిశుభ్రత,పచ్చదనం కార్యక్రమాలు చేపట్టి విద్యాలయాలలో ఆహ్లాదకర వాతావరణం ఏర్పరుచుకోవాలన్నారు.

జిల్లా పరిషత్ చైర్పర్సన్ కుమారి ఆంగోత్ బిందు, శిక్షణ కలెక్టర్ పరమార్ పింకేశ్వర్ కుమార్ లలిత్ కుమార్, స్థానిక కౌన్సిలర్ ఎం.వెంకన్న, ఆర్ సిఓ రాజ్యలక్ష్మీ,డిడి విజయ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ములుగు జిల్లా విద్యార్థి సంఘాల అణిచివేతకు కుట్రలో భాగమే హెచ్ఎం మరియు వార్డెన్ ల సస్పెన్షన్

ములుగు , సెప్టెంబర్5: (నేటినిజం ప్రతినిధి): ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుమ్మరి సాగర్.ములుగు ఈరోజు ములుగు జిల్లా కేంద్రంలో ఎస్టియు భవన్లో జిల్లా కోశాధికారి మాతంగి మోహన్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుమ్మరి సాగర్ హాజరై మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీ అమలవుతుందని దానికి నిదర్శనం ఎటునాగారం సబ్ డివిజన్లోని బాలికల ఆశ్రమ పాఠశాల హెచ్ఎం రేవతి గారు సస్పెన్షన్ మరియు వార్డెన్ శ్రీలతకు మేము జారీ చేయడం సరైనది కాదని అన్నారు ప్రజాస్వామ్యంలో సమస్యల పరిష్కారానికి శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించడం అనేది రాజ్యాంగబద్ధమైన హక్కు దేశంలో ఎక్కడైనా ఎవరికైనా హక్కులకు భంగం కలిగినప్పుడు సమస్యలు తలెత్తినప్పుడు వాటి పరిష్కారానికై శాంతియుతంగా ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన కార్యక్రమాలు చేయడం అనేది రాజ్యాంగం ఇచ్చిన హక్కు నేడు ఇట్టి హక్కును కాలరాస్తూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత నిరాశకుశంగా నియంత పాలన సాగిస్తున్నాయని ఇది కేవలం పౌర హక్కులను కాలరాస్తు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే నని వారు దుయ్యబట్టారు, ఇటీవల విద్యార్థులు వారి సమస్యల పరిష్కారానికి ఎటునాగారంలో ఒక విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమానికి హాజరై వారి సమస్యలు చెప్పిన విద్యార్థులు స్వచ్ఛందంగా వచ్చారు అయినా దీనిని కారణంగా చూపిస్తూ సదరు హెచ్ఎం మరియు వార్డెన్లపై వేటు వేయడం కేవలం విద్యార్థి సంఘాల హక్కులను కాలరాయడమేనని దీనినీ అత్యంత పైశాచిక చర్యగా అభివర్ణిస్తూ దీనికి నిరసనగా అన్ని ప్రజా సంఘాలు అన్ని విద్యార్థి సంఘాలు వారి సంఘ ఏజెండాలకు అతీతంగా ముందుకు వచ్చి పెద్ద ఎత్తున ప్రభుత్వం చేపడుతున్న ప్రజా విద్యార్థి వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమం చేపట్టాలని వారు పిలుపునిచ్చారు .అదేవిధంగా తక్షణమే ఐటీడీఏ పీవో గారు హెచ్ఎం ను విధుల్లోకి తీసుకోవాలని విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు లేని ఎడల అన్ని విద్యార్థి మరియు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఐటీడీఏ ముట్టడి నిర్వహిస్తామని వారు పిలుపునిచ్చారు ఈ సమావేశంలో దేవరాజ్, రాజకుమార్, రాజ వర్ధన్, అంజి, యుగంధర్, వసంత్ కుమార్, రంజిత్, రజనీకాంత్, బాబు, తదితరులు పాల్గొన్నారు .

లక్ష్మన్‌ను సన్మానించిన తొర్రూరు బీజేపీ నాయకులు...

మహబూబాబాద్, సెప్టెంబర్ 5: (నేటినిజం ప్రతినిధి): మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండల బీజేపీ నేతలు ఇటీవలే బీజేపీ పార్లమెంటరీ బోర్డు సభ్యులు గా, కేంద్ర ఎన్నికల కమిటీ సభ్యులు గా యూపీ నుంచి రాజ్యసభ సభ్యుడు గా ఎన్నికైన బీజేపీ ఓబీసి మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కోవా లక్ష్మణ్ ని ఈరోజు హైదరాబాద్లో వారి నివాసం లో కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపి శాలువా కప్పి సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ పార్టీ లో క్రమశిక్షణతో కష్టపడి పనిచేస్తే పార్టీ తగిన గుర్తింపు ఇచ్చి ప్రోత్సాహం అందిస్తుంది అని తెలిపారు.పార్టీ పురోభివృద్ధికి తోడ్పడిన వారికి పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని ఆయన చెప్పారు.గత కొన్ని సంవత్సరాలుగా తెలంగాణ విమోచన దినం పై బీజేపీ చేసిన పోరాటాల ఫలితంగా నే నేడు కేసీఆర్ సర్కారు దిగివచ్చి ఎట్టకేలకు విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహిస్తామని ప్రకటించారు అని ఇది ముమ్మాటికీ బీజేపీ విజయం అని భావిస్తున్నట్లు చెప్పారు.తెలంగాణ ప్రజలకు కేసీఆర్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.ప్రదాని నరేంద్ర మోడీ గారి క్రృషి ఫలితంగా నే నేడు భారత్ ప్రపంచంలో నాలుగో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ గా ఎదిగింది అని తెలిపారు.రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబం చేతిలో బందీ అయిన తెలంగాణ తల్లికి బీజేపీ నేతృత్వంలో విముక్తి కాబోతుంది అని, రాష్ట్రంలో బీజేపీ నేతృత్వంలో పేదల ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయం అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సన్మాన కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర నాయకులు నియోజకవర్గ ఇన్చార్జి పెదగాని సోమయ్య, మానుకోట జిల్లా కార్యదర్శి పరుపాటి రాం మోహన్ రెడ్డి, తొర్రూరు మున్సిపాలిటీ శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, రూరల్ మండలం అధ్యక్షుడు బొచ్చు సురేష్, పెదవంగర మండల అధ్యక్షుడు బొమ్మనబోయిన సుధాకర్, ధర్మారపు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ములుగులో మహా అన్నదాన కార్యక్రమం

ములుగు , సెప్టెంబర్5: (నేటినిజం ప్రతినిధి): ఈ రోజు ములుగు జిల్లా కేంద్రములో స్నేహ యూత్, బ్లూ మూన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రి ఉత్సవములో భాగంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సల్లెల కుమారస్వామి మరియు వారి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ములుగు రెండవ ఎస్ఐ లక్ష్మా రెడ్డి గారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవ రాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ములుగు మండల ప్రజలకు గణపతి నవరాత్రి ఉత్సవ శుభ కాంక్షలు తెలిపిన ఎస్ఐ లక్ష్మా రెడ్డి గారు

ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్,ఎంపీటీసీ మవురపూ తిరుపతి రెడ్డి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మట్టే వాడ తిరుపతి,కిసాన్ సెల్ జిల్లా ప్రచార కార్యదర్శి సునేటి శ్యామ్,జిల్లా కార్యదర్శి ఛక్రపు రాజు,గండ్రత్ విజయకర్,కొత్త సదానందం,శంకర్ మేస్త్రి, మేడం రమణ కర్,మొట్ల పెల్లి శివ,సతీష్,రాజేందర్,మహేందర్,రాజు,కుమారస్వామి,మురళి

మల్లికార్జున,రాకేష్,నిఖిల్,అఖిల్,చిరంజీవి,నాగరాజు తదితరులు పాల్గొన్నారు

119.32 ఎంటీల సరుకు లోడింగ్‌తో ఆగస్ట్'22లో అత్యధిక ఆగస్ట్ నెలవారీ రికార్డును నమోదు చేసిన భారతీయ రైల్వే.

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5: భారతీయ రైల్వే (ఐఆర్) ఆగస్టు 22లో 119.32 ఎంటీల అత్యుత్తమ ఆగస్టు నెలవారీ సరుకు లోడింగ్‌ను నమోదు చేసింది. ఆగస్ట్ నెలలో పెరిగిన లోడింగ్ 8.69 ఎంటీగా ఉంది. అంటే 2021లో సాధించిన మునుపటి అత్యుత్తమ ఆగస్టు గణాంకాల కంటే ఇది 7.86% వృద్ధి. దీంతో భారతీయ రైల్వే 24 వరుస నెలలలో అత్యుత్తమ నెలవారీ సరుకు రవాణాను చేసింది.

బొగ్గులో 9.2 ఎంటీ, ఎరువులలో 0.71 ఎంటీ మిగిలిన ఇతర వస్తువులలో 0.68 ఎంటీ అలాగే కంటైనర్‌లో 0.62 ఎంటీ పెరుగుదలను భారతీయ రైల్వే సాధించింది. ఆటోమొబైల్ లోడింగ్‌లో పెరుగుదల ఎఫ్‌వై 2022-23లో ఫ్రైట్ వ్యాపారంలో మరో ముఖ్యాంశం. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఆగస్టు వరకు 2206 రేక్‌లు లోడ్ చేయబడ్డాయి. గత సంవత్సరం ఇదే కాలంలో 1314 రేక్‌లు లోడ్ చేయబడ్డాయి. అంటే 68% వృద్ధి నమోదయింది.

2022 ఏప్రిల్ 1 నుండి ఆగస్ట్ 31 '2022 వరకు 620.87 ఎంటీకి సంచిత సరుకు రవాణా పెరిగింది. అంటే 2021-22లో సాధించిన 562.75 ఎంటీ నుండి 58.11 ఎంటీకి పెరిగింది. అంటే గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 10.32 వృద్ధితో 58.11 ఎంటీ పెరుగుదల నమోదయింది.సరుకు రవాణా ఎన్‌టికేఎంలు (నెట్ టన్ కిలోమీటర్లు) ఆగస్టు '21లో 63 బిలియన్‌ల నుండి ఆగస్టు'22 నాటికి 73 బిలియన్లకు పెరిగి 16% వృద్ధిని నమోదు చేశాయి. మొదటి ఐదు నెలల్లో సంచిత ఎన్‌టికేఎంలు కూడా 18.29% పెరిగాయి.విద్యుత్ మరియు బొగ్గు మంత్రిత్వ శాఖ సమన్వయంతో పవర్ హౌస్‌లకు బొగ్గు సరఫరాను పెంచడానికి భారతీయ రైల్వేలు చేసిన నిరంతర ప్రయత్నాలు ఆగస్టు నెలలో సరుకు రవాణా పనితీరును మెరుగుపర్చాయి. గత ఏడాది 34.18 ఎంటీ నుండి 44.64 ఎంటీ బొగ్గును పవర్ హౌస్‌లకు తరలించడంతో ఆగస్టులో 10.46 ఎంటీ బొగ్గు (దేశీయ మరియు దిగుమతి చేసుకున్నవి) పవర్ హౌస్‌లకు లోడ్ చేయడం పెరిగింది. అంటే 31% వృద్ధి. సంవత్సరం మొదటి ఐదు నెలల్లో గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 58.41 ఎంటీ అదనపు బొగ్గును పవర్ హౌస్‌లకు భారతీయ రైల్వే చేరవేసింది. అంటే ఇందులో 32% కంటే ఎక్కువ వృద్ధిని సాధించింది.

పవన్ కల్యాణ్‌పై అభిమానం.. చిత్తు కాగితాలతో నిలువెత్తు ఆర్ట్ వర్క్

అమరావతి, సెప్టెంబర్ 5: పవర్ స్టార్ పవన్ కల్యాణ్ మీద ఉన్న అభిమానం తన ప్రత్యేకతను చాటుకునేలా చేసింది. మొన్న జరిగిన పవన్ కల్యాణ్ బర్త్ సందర్భంగా చిత్తు పేపర్లతో అతిపెద్ద హోర్డింగ్‌లా ఆర్ట్ వేశాడో కుర్రాడు. ఇప్పుడీ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్‌లో మాస్టర్స్ ఆఫ్ కమ్యూనికేషన్ డిజైన్ కంప్లీట్ చేసిన ఇగురపు మోహన్‌రావు ప్రతిభను ఇప్పుడు అందరూ మెచ్చుకుంటున్నారు. నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన తను ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని ఇట్లాంటి ఆర్ట్ నేర్చుకున్నట్టు తెలిపాడు. ఈ ఆర్ట్ వర్క్ చూసిన పవన్ కల్యాణ్ కూడా అతడిని అభినందించినట్టు తెలుస్తోంది.

శాంతియుత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు: పోలీస్ కమిషనర్

ఖమ్మం, సెప్టెంబర్ 5: (నేటినిజం ప్రతినిధి): గణేష్ ఉత్సవాల నిర్వహణలో ప్రతిఒక్కరూ భాధ్యతగా తీసుకొని సురక్షితమైన నిమజ్జనం కోసం సహకారించాలని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ అన్నారు.

పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఖమ్మం పట్టణ గణేష్ ఉత్సవ కమిటీ నిర్వహుకులతో నిర్వహించిన అవగాహన సదస్సు కార్యక్రమం నగరంలో టిఎన్ జివోఎస్ ఫంక్షనల్ హాల్ లో సోమవారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యతిధిగా హాజరైన పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ..అత్యంత పవిత్రంగా భావించే వినాయక ఉత్సవాలను...భక్తి, శ్రద్ధలతో శాంతియుత వాతావరణంలో సజావుగా వేడుకలను నిర్వహించి సురక్షితమైన నిమజ్జనం కోసం కృషిచేయాలని అకాంక్షించారు. కమిటీ నిర్వహుకులకు స్థానిక పోలీసులు సెక్టారు వారీగా అందుబాటులో వుంటారని, సమన్వయ సహకారంతో భక్తులకు ఏలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు. ముఖ్యంగా 10 వ తేది శనివారం నాడు జరిగే శోభయాత్రలో సౌండ్ సిస్టమ్, డిజెల వినియోగం నిషిద్ధమని, వాహనాల డ్రైవర్లు మద్యం, మత్తు పానీయాలు సేవించవద్దని, చిన్న పిల్లలు లేకుండా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోడ్లు, విధ్యుత్ ప్రమాదాలు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకొవాలన్నారు.

ఖమ్మం జిల్లాలో సుమారు 2554 గణేష్ విగ్రహాలను వివిధ ప్రాంతాలలో నిమజ్జనం చేస్తారనే అంచన వుందన్నారు. సకాలంలో నిమజ్జనం ముగిసేవిధంగా ఉత్సవ కమిటీలు చొరవ తీసుకొవాలని సూచించారు.

కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్ర బోస్, ఏసీపీలు రామోజీ రమేష్,అంజనేయులు, గణేష్ కమిటీ నిర్వహుకులు వినోద్ లాహోటి, జైపాల్ రెడ్డి, విధ్యసాగర్, తాసిల్దార్ శైలజ, ఇరిగేషన్, మునిసిపాలిటీ,రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా గురుపూజోత్సవం

-ఉత్తమ ఉపాధ్యాయులకు అభినందనలు.
-35 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం.
-విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను ఉపాధ్యాయులు.
-ప్రత్యేకంగా గుర్తించి వారిని ప్రోత్సహించాలి.
-ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలి.
-ప్రభుత్వ ఉపాధ్యాయులు అందుకు కృషి చేయాలి.
-జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య.

ములుగు , సెప్టెంబర్5: (నేటినిజం ప్రతినిధి): సెప్టెంబర్ 5 చాలా ముఖ్యమైన రోజు అని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని గురుపూజోత్సవం జాతీయస్థాయిలో నిర్వహించుకోవడం సంతోషకరమని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అన్నారు.

సోమవారం జిల్లా కేంద్రంలోని డీఎల్ఆర్ ఫంక్షన్ హాల్లో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గురుపూజోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కి విద్యార్థులు కోలాట న్యూత్యలతో విద్యాశాఖ, ఉపాధ్యాయులు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు.

కార్యక్రమంలో ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కలెక్టర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం సంతోషకరమని ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.

ములుగు జిల్లా గ్రామీణ జిల్లా ఇలాంటి జిల్లాలో ఉపాధ్యాయులు విద్యార్థులను చదువు పట్ల చాలా తీర్చిదిద్దాలని ఆదేశించారు.

ఇటీవల జిల్లా నుండి జాతీయస్థాయిలో అవార్డు పొందిన కందాల రామయ్య ఉపాధ్యాయుని లాగా చాలా మంది ఉపాధ్యాయులు జాతీయస్థాయిలో అవార్డులు పొందాలని సూచించారు.

గత రెండు సంవత్సరాలు కోవిడ్ వల్ల విద్యార్థులకు చదువు పట్ల నష్టం జరిగిందని ఈ సంవత్సరం పాఠశాలలు పునః ప్రారంభించుకోవడం జరిగిందని అన్నారు.

ఉపాధ్యాయులు చేయవలసిన ముఖ్యమైన విధి జిల్లాలో ఒక గ్రామంలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు. వారి రిపోర్టు ప్రభుత్వ పాఠశాలకు వెళ్లకుండా ప్రైవేట్ పాఠశాలలకు ఎందుకు వెళ్తున్నారో వాటి కారణాలను లోటుపాట్లను వెతికి వాటిని సవరించుకొని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వ ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో బడిఈడు పిల్లల రిపోర్టు తయారుచేసి వారిని కచ్చితంగా బడిలో చేర్పించేలా ఉపాధ్యాయులు చొరవ చూపాలని సూచించారు.

విద్యార్థులు చదువుకునే సమయంలో చదువుకున్నట్లయితే 20 సంవత్సరాల తర్వాత వారి జీవితం గొప్పగా ఉంటుందని అలాంటి విషయాలను ఉపాధ్యాయులు గమనించి విద్య పట్ల శ్రద్ధ చూపుతూ విద్యార్థి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని సమర్ధవంతంగా పని చేయాలని అన్నారు.

ఉత్తమ సేవలు అందించే ఉపాధ్యాయులు వారు చేసే సేవలు పాఠశాల యొక్క వివరాలు తప్పకుండా డాక్యుమెంట్ చేయాలని అన్నారు.

ఈ జిల్లాలో మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా జిల్లాకు 125 పాఠశాలలు ఎంపిక చేసి 106 పాఠశాలలో పనులు ప్రారంభించడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు.

జిల్లాలో ఉత్తమ సేవలందించిన ఎంపిక చేయబడిన ఉత్తమ ఉపాధ్యాయులకు కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం పూలమాల శాలువాతో సుమారు 35 మంది ఉపాధ్యాయులను సత్కరించారు.

18 మంది ఉపాధ్యాయులను అప్రిషియేట్ ప్రశంస పత్రాలతో సత్కరించారు.కార్యక్రమంలో ములుగు ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థులు చేసిన కోలాట నృత్యాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. వారిని కలెక్టర్ అభినందించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్య శాఖ అధికారి జి పానిని, జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి, ములుగు ఎంఈఓ శ్రీనివాస్, ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక కమిటీ సభ్యులు తపుటం రమేష్, ములుగు బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు ఉత్తమ అవార్డు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

జిల్లాలో 1-19 సంవత్సరాల లోపు పిల్లలందరికి తప్పని సరిగా ఆల్బెండ జోల్ మాత్రలను ఇవ్వాలి-జిల్లా కలెక్టర్ యస్. క్రిష్ణ అదిత్య

ములుగు , సెప్టెంబర్5: (నేటినిజం ప్రతినిధి): జిల్లాలో 1-19 సంవత్సరాల లోపు పిల్లలందరికి తప్పనిసరిగా ఆల్బెండ జోల్ మాత్రలను ఇచ్చి నులిపురుగులను నిర్మూలించాలని జిల్లా కలెక్టర్ యస్. క్రిష్ణ అదిత్య అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం పై జిల్లా టాస్క్ ఫోర్స్ మీటింగ్ జిల్లా కలెక్టర్ యస్. క్రిష్ణఆదిత్య ఆధ్వర్యం లో నిర్వహించడం జరిగింది .

ఈ యొక్క సమావేశంలో జిల్లాకు సంబంధించిన జిల్లా అధికారులు జిల్లా రెవెన్యూ అధికారి, జిల్లా పంచాయతీరాజ్ ఆఫీసర్ , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ ప్రాజెక్ట్ ఆఫీసర్ , జిల్లా ఎడ్యుకేషన్ ఆఫీసర్ ,జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి , డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మరియు జిల్లా ఇమ్యైజేషన్ అధికారి, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ , జిల్లా పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ ,జిల్లా మాస్ మీడియా అధికారి మొదలగు అధికారులు పాల్గొనడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం ద్వారా ఒకటి నుండి 19 సంవత్సరాల పిల్లలలో నులిపురుగుల సమస్య లేకుండా చిన్నారులను కాపాడుతాయని వారిలో రక్తహీనత, బుద్ధి మాంద్యము ,చదువుల పట్ల ఏకాగ్రత పెంపొందించబడుతుందని, చిన్నారులు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని, చిన్నారుల పెరుగుదల మరియు అభివృద్ధిలో తోడ్పడుతాయని ప్రతి ఒక్కరూ దీనిలో భాగస్వాములు కావాలని ప్రత్యేకంగా వైద్య సిబ్బంది, ఐ సి డి ఎస్ శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖలు ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్, ట్రైబల్ వెల్ఫేర్ శాఖలు ప్రముఖ పాత్ర పోషించాలని ఆయన సూచించారు.

అనంతరం బావి భారత పిల్లలు చిన్నారుల ఆరోగ్యాన్ని కాపాడుటకై ఈ యొక్క ఆల్బెండజోల్ మాత్రలు ఎంతో ఉపయోగపడతాయని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య ఈ సమావేశంలో అవగాహన కల్పించారు. జిల్లాలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం సెప్టెంబర్ 15వ తారీఖున జరుగుతుందని దీనిలో ఒకటి నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు మింగించడం జరుగుతుందని తెలిపారు.

జిల్లాలో అర్హులైన ఒకటి నుండి 19 సంవత్సరంల వయసు కలిగిన పిల్లలు 71 479 ఉన్నారని వారందరికీ కూడా ఆల్బెండజోల్ మాత్రలు మింగించాలని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ విపిన్ గారు పేర్కొన్నారు. చిన్నారులు చేతుల పరిశుభ్రత ,ప్రతి ఒక్కరు పాటించాలని భోజనానికి ముందు మరుగుదొడ్డికి వెళ్లి వచ్చిన తర్వాత తప్పకుండా సబ్బు నీటితో చేతులు శుభ్రపరచుకోవాలని తెలిపారు. మలమూత్ర విసర్జనకు వెళ్లేటప్పుడు ప్రతి ఒక్కరూ కూడా పాదరక్షలు ధరించాలని మరుగుదొడ్లను మాత్రమే ఉపయోగించాలని నులిపురుగుల వ్యాప్తిని అరికట్టవచ్చని తెలిపారు. ఒకటి నుండి 19 సంవత్సరాల పిల్లలకు చేతుల పరిశుభ్రత పై డెమోద్వారా ప్రతి పాఠశాలలో అవగాహన కల్పించాలని కోరారు

కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 5: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో సోమవారం జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్కూల్ కరస్పాండెంట్ శ్రీ సన్నిధి వెంకటకృష్ణ, ప్రిన్సిపాల్ కళ్యాణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు గురువులు నేర్పిన విద్యతో విజ్ఞానాన్ని పెంపొందించు కొని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు . డాక్టర్ సర్వేపల్ల రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తిని ఎంచుకొని ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారని అన్నారు.అనంతరం విద్యార్థులు అధ్యాపకులను శాలువతోమరియు పుష్పగుచ్చంతో ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు ...

మత్స్య శాఖ ఆధ్వర్యంలో 100శాతం ఉచితంగా ఒక లక్షా 84 వేల కట్ల, రవ్వ చేపపిల్లలను వదిలారు

మెదక్, సెప్టెంబర్ 5 : నేటినిజం ప్రతినిధి):తెలంగాణ ఆవిర్భావానికి ముందు రాష్ట్రంలో వర్షాలు పడితే గాని చెరువులు నిండని పరిస్థితుల ఉండేవని, ప్రస్తుతం మండుటెండలో సైతం చెరువులు మత్తడులు దూకుడంతో మత్స్య కారులకు న్యాయం జరిగిందని మెదక్ శాసనసభ్యురాలు పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మెదక్ మండలం కొంటూరు పెద్ద చెరువులో మత్స్య శాఖ ఆధ్వర్యంలో 100శాతం ఉచితంగా ఒక లక్షా 84 వేల కట్ల, రవ్వ చేపపిల్లలను వదిలారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ గతంలో త్రాగునీటి కోసం యుద్ధం చేసిన పరిస్థితుల నుండి తెలంగాణ ఆవిర్భావం తరువాత జలాలను ఒడిసి పట్టి నిలువచేసుకునేలా మిషన్ కాకతీయ చేపట్టి సాసర్లలా ఉన్న చెరువులను బాగు చేసుకున్నామని అన్నారు. ఇలా రాష్ట్రంలో 45 వేల చెరువులను బాగు చేస్తుకున్నామని, మన జిల్లాలో 1617 చెరువులు పునరుద్ధరించామని, ఈ కొంటూర్ చెరువు ద్వారా 7 గ్రామాలకు సాంగ్స్ నీరందుతుందని అన్నారు. దేవుని దయవల్ల సమృద్ధిగా వర్షాలు పడుతున్నాయని, అంతే గాక కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేసుకోవడం ద్వారా నీలి విప్లవాన్ని సాదించడం జరిగిందని అన్నారు. దీని ద్వారా మండుటెండల్లో సైతం చెరువులు నిండుకుండలా ఉంటాయని, పూర్తి ఉచితంగా పంపిణి చేస్తున్న ఫిష్ సీడ్ వళ్ళ గంగ పుత్రులు, ముదిరాజ్ ల ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని అన్నారు. గంగ పుత్రులు చేపలు పట్టి విక్రయించుకొనుటకు వలలు, మోపెడ్ లు అందజేశామని గుర్త చేశారు. వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. జిల్లాలో 265 ప్రాథమిక మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలున్నాయని ఇందులో 15,783 మంది సభ్యులు ఉన్నారని, వారికి ఆర్థిక స్వావలంబన కలిగించి బలోపేతం చేయుటకు జిల్లాలోని 1617 చెరువులలో సుమారుగా 5 కోట్ల 4 లక్షల చేప పిల్లలను విడుదల చేస్తున్నామని అన్నారు. చేపపిల్లలు పంపిణిలో మత్స్యకారులకు ఎటువంటి ఖర్చులేకుండా రవాణ చార్జీలు, చేప పిల్లల ఖర్చు మొత్తం ప్రభుత్వమే భరిస్తూ పూర్తిగా ఉచితంగా చేప పిల్లలను పంపిణి చేయడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషద్ వైస్ చైర్ పర్సన్ లావణ్య రెడ్డి, మత్స్య శాఖా సహాయ సంచాలకులు రజిని, మండల అధ్యక్షురాలు యమునా జయరాం రెడ్డి, ఆత్మా కమిటీ చైర్మన్ అంజనా గౌడ్, రైతు బందు సమన్వయ సమితి అధ్యక్షలు కిష్టయ్య, మెదక్ పి.ఏ.సి. చైర్మన్ హనుమంత్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కరాటే..చెస్ పోటీలలో పతకాలు సాధించిన రిషి ప్లేస్కూల్

కరీంనగర్ , సెప్టెంబర్ 5: (నేటినిజం ప్రతినిధి): నగరంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ లోని రిషి దప్లేస్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఆల్ ఇండియా ఓపెన్ ఛాంపియన్ షిప్ హిగోట్ చెస్..కరాటే పోటీలలో ప్రతిభను చాటి వెండి.. కాంస్య పతకాలు సాధించారు. పతకాలు సాధించిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ కామారపు చెన్నప్ప సోమవారం అభినందించారు. 4వ తరగతి చదువుతున్న అండర్-9 లక్ష్మీ ప్రసన్న చెస్ లో లక్ష్మీ ప్రసన్న ఐదవ తరగతి చదువుతున్న శ్రీవైష్ణవ్ అండర్-10 విభాగాల్లో కరాటే పోటీలో రాష్ట్ర స్థాయిలో వెండి, కాంస్య పతకాలను సాధించారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పతకాలు సాధించిన విద్యార్థులను చైర్మన్ చెన్నప్ప, ఇంచార్జ్ కామరపు కౌశల్, అడ్మిన్ రజిత, ఉపాధ్యాయులు అభినందించారు.

ఏపీసెట్ అర్హత పరీక్ష.. కనీస మార్కుల్లో సడలింపు ఇచ్చిన ప్రభుత్వం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5: కరోనా నేపథ్యంలో ఏపీ ఈఏపీ సెట్ అర్హత పరీక్ష కనీస మార్కుల్లో ప్రభుత్వం సడలింపునిచ్చింది. ఈ మేరకు eapcet-sche.aptonline.inలో నోటీసు జారీ చేసింది. ఇంజినీరింగ్, ఫార్మా డీ కోర్సుల్లో ప్రవేశాల నిమిత్తం ఈఏపీసెట్ ద్వారా కౌన్సెలింగ్ జరిపేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. కరోనా కారణంగా ఇంటర్ చదువులు అంతగా జరగలేదు. దీంతో ఇంజినీరింగ్, ఫార్మా డీ కోర్సుల్లో ప్రవేశాలకు అర్హత పరీక్షలో కనీస మార్కులను ప్రభుత్వం సడలిస్తున్నట్టుగా పేర్కొంది. ఈ మేరకు ఉత్తర్వులు కూడా ఇచ్చింది.

ప్రస్తుత విద్యా సంవత్సరానికి మాత్రమే ఇది అమలులో ఉంటుందని ప్రభుత్వం తెలిపింది. దీని ఆధారంగానే జనరల్ క్యాటగిరీలోని అభ్యర్థులు ఇంజినీరింగ్ లేదా ఫార్మసీ ప్రోగ్రామ్స్ లో ప్రవేశాలకు అర్హులుగా పరిగణిస్తారు. అందుకోసమే.. ఇంటర్ 1, 2 వ సంవత్సరం పరీక్షల్లో అన్ని సబ్జెక్టుల్లో 45 శాతం మార్కులను పొందాల్సి ఉంటుంది. రిజర్వ్డ్ క్యాటగిరీల్లోని విద్యార్థులకు ఉత్తీర్ణత శాతం 40 శాతంగా నిర్ణయించారు.

ప్రభుత్వం పెట్టిన నిబంధన ప్రకారం అన్ని సబ్జెక్టుల్లోని మార్కులను పరిగణలోకి తీసుకోరు. ఇంటర్‌లో సాధారణ అభ్యర్థులు 45 శాతం మార్కులతో, పీసీఎంలో రిజర్వ్ చేసిన అభ్యర్థులు 40 శాతం మార్కులతో ఉత్తీర్ణులు అయి ఉండాలి. అంతేకాకుండా ఈఏపీసెట్‌లో పాసైన వారు కౌన్సెలింగ్‌కు హాజరుకావాలి. విద్యార్థులు ఇంటర్ పరీక్షల్లో పీసీఎంలో మొత్తం 45 శాతం స్కోర్ చేయాలి. ఇంటర్మీడియట్..1, 2వ ఏడాది పరీక్షల్లో అన్ని సబ్జెక్టుల్లో 45 శాతం మార్కులు తప్పనిసరిగా పొందాలి.

ఉపాధ్యాయ వృత్తికే 'రోల్ మోడల్'

(సెప్టెంబర్ 5వ తేది ఉపాధ్యాయదినోత్సవం - డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా)

అధ్యాపక వృత్తిలో శ్రేష్టుడు

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, విద్యావేత్త, బహుముఖప్రజ్ఞాశాలి, వీరు దేశానికి మొదటి ఉపాధ్యక్షుడు భారతదేశానికి రెండవ రాష్ట్రపతిగా సేవలు అందించారు. అంతేకాకుండా, తత్వవేత్త, ఉపాధ్యాయుడు, రచయిత. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తిని ప్రతిష్టాత్మకంగా తీసుకుని, విద్యార్థులకు బోధనచేసిన దరిమిల వీరి పుట్టినరోజు (1888 సెప్టెంబర్ 5న). సెప్టెంబర్ 5వ తేదిన భారతదేశంలో ప్రతి ఏడాది ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నాం. ఈ రోజున బోధనారంగంలో విశిష్టసేవలు అందించిన ఉపాధ్యాయులను సన్మానించి గౌరవించడం సాంప్రదాయంగా వస్తున్న ఆనవాయితి. అందుకు కారణం, సర్వేపల్లి దేశంలో పేరు ప్రతిష్ఠలున్న గొప్ప నాయకులలో ఒకరు. విద్యార్థులకు వీరి బోధన కారణంగా క్రియాశీలతతో ముందుకు వెళ్ళడానికి, తరచుగా వారిని కార్యోన్ముఖుల్ని చేసేందుకు వీరి సహకారం ఎంతో ఎంతెంతో. విద్యార్థులు మేము ఎంతో నేర్చుకున్నాం అంతా మాకే తెలుసు అని అనుకున్నపుడు మనం నేర్చుకోవడం మానేస్తాము." నేర్చుకోవడం అనేది జీవితాంతం జరిగే ప్రక్రియ, కాబట్టి జీవితంలోని ప్రతి దశలో ఉన్నత విద్యను అభ్యసించడానికి ఈ పదాలు మనల్ని ప్రేరేపిస్తాయి అనేవారు సర్వేపల్లి. రాధాకృష్ణన్ వంటి అధ్యాపక శ్రేష్టులు ఉంటే మనలోని విద్యార్థి ఎప్పటికీ ఫీలవ్వడు. కనుక నిస్సందేహంగా, సర్వేపల్లి 20వ శతాబ్దపు విద్యారంగంలో అత్యంత గుర్తింపు పొందిన, భారతీయ ఆలోచనాపరులలో ఒకరు. దేశంలో ఉన్న ప్రతి ఉపాధ్యాయుడు, భవిష్యత్‌కాలం బోధనారంగంలో అడుగుపెట్టబోయే వారందరికీ సర్వేపల్లి ఒక 'రోల్ మోడల్', వీరి బోధనద్వారా విద్యార్థుల్లో అత్యంత ప్రేరణ కలిగించే అధ్యాపక వృత్తిలో శ్రేష్టులు. అంతటి గొప్ప మహనీయుని జీవిత చరిత్ర తెలుసుకుందాం....

బాల్యం, విద్యాభ్యాసం:

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ సెప్టెంబరు, 5న 1888 న మద్రాసుకు ఈశాన్యంగా 64 కి.మీ.ల దూరమున ఉన్న తిరుత్తణిలో తమిళనాడుకు వలసవెళ్ళిన తెలుగు దంపతులైన సర్వేపల్లి వీరాస్వామి, సీతమ్మ దంపతులకు జన్మించారు. వీరాస్వామి ఒక జమీందారిలో, తాహసీల్దార్‌గా వృత్తిని కొనసాగించారు. వారి మాతృభాష తెలుగు, రాధాకృష్ణన్ బాల్యం నుండి అసాధారణమైన తెలివితేటలు కలిగి ఉండేవారు. జీవన సోపాన పథంలో ఉపాధ్యాయుడుగా జీవితాన్ని ప్రారంభించి, అత్యున్నతమైన రాష్ట్రపతి పీఠం అధిరోహించిన మహామనిషి. కనుకనే డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మించిన సెప్టెంబరు, 5వ తేదీని ఉపాధ్యాయలోకానికి కలిగిన గుర్తింపుగా దేశమంతా జాతీయ ఉపాధ్యాయదినోత్సవ సంబరాలు జరుపుకోవడం జరుగుతుంది. రాధాకృష్ణన్ ప్రాథమికవిద్య, తిరుత్తణిలోని కె.వి. హైస్కూలులోనూ, హైస్కూలు చదువు, తిరుపతిలోని లూథరన్ మిషన్ స్కూలు, వాలాజాపేటలో ప్రభుత్వ హైయ్యర్ సెకండరీ విద్యని పూర్తి చేసారు. బాల్యదశలో చాలా ఏళ్ళు తిరుత్తణి, తిరుపతి పుణ్యక్షేత్రాలలోనే గడిపారు. ఆయన విద్యాభ్యాసమంతా క్రైస్తవుల ఆధ్వర్యంలోనే జరగడం విశేషం. బైబిల్‌లోని ముఖ్యంగా న్యూడిస్ట్‌మెంట్ బోధనలలో తనకు పరిచయమేర్పడడం ఆనందం కలిగించినా, హిందూమతంపై ద్వేషభావం కనపరచడం ఆయనకు విచారం కలుగజేసేది. ఒకవైపు సర్వమతసమానభావాన్ని అలవరుచుకుంటూనే ఆయన ఇంకొకవైపు సిసలైన హిందువుగా వివేకానందుని ప్రబోధనలకు ఉత్తేజితులవుతూ వచ్చారు. ఈ వాతావరణంలోనే 17 సంవత్సరాల యువకుడైన రాధాకృష్ణన్ మద్రాసు క్రిస్టియన్ కాలేజీలో చేరడం, 1906 లో అక్కడ నుండి పట్టభద్రులు కావడం అదే కళాశాలలో, ఎం.ఏ. డిగ్రీ కోసం తన అభిమాన ప్రత్యేక విషయంగా వేదాంతాన్ని తీసుకున్నారు. ఎం.ఏ. డిగ్రీ పరీక్షకు, వేదాంత నీతి గురించి విమర్శనాత్మక వ్యాసం వ్రాశారు. దాన్ని అప్పటి ప్రొఫెసర్ అయిన ఎ.జి.హాగ్ ఎంతో మెచ్చుకుని అచ్చు వేయించారు. అప్పటికి రాధాకృష్ణన్ వయస్సు 20 సంవత్సరాలు. వీరికి 18 సంవత్సరాల చిరుప్రాయంలో శివకామమ్మతో వివాహం జరిగింది. వీరికి ఐదుగురు కూతుళ్ళు, ఒక కుమారుడు కలిగారు.

బోధనా చతురత:

రాధాకృష్ణన్ మద్రాసు క్రిస్టియన్ కాలేజి నుంచి, ప్రెసిడెన్సీ వేదాంత శాఖలో 1909 లో అసిస్టెంటు లెక్చరర్‌గా చేరారు. ప్రిన్సిపాల్ ఆదేశంపై చదువుకుంటున్న కాలంలోనే తరగతిలోని, తనతోటి విద్యార్థులకు మనస్తత్వ శాస్త్రంలో బోధించే అపురూపమైన అవకాశం ఆయనకు లభించింది. హిందూమత సిద్ధాంతాలను వివరిస్తూ ప్రముఖ పత్రికల్లో అనేక వ్యాసాలు వ్రాయడంతో, ఆయన కీర్తి దశదిశలా వ్యాపించింది. 1918 లో మైసూరుమహారాజ్ ఆహ్వానంపై, అక్కడ కొత్తగా ఏర్పడిన విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ ఆఫ్ ఫిలాసఫీగా చేరారు. మైసూరు సంస్థానంలో ఉన్న మూడేళ్ళ కాలంలో ప్రొఫెసర్ రాధాకృష్ణన్ వేదాంత రచయితగా తన ఖ్యాతిని సుస్థిరం చేసుకున్నారు. రాధాకృష్ణన్ వ్రాసిన రెండు పుస్తకాలు 'ఫిలాసఫీ ఆఫ్ రవీంద్రనాథ్ ఠాగూర్', 'రోల్ ఆఫ్ రెలిజియన్ ఇన్ కంటెపారరీ ఫిలాసఫీ' ద్వారా ఆయన పేరు అమెరికన్ ఫిలసోఫికల్ అసోసియేషన్‌కు, అధ్యక్షోపన్యాసమిస్తూ, 'ఇద్దరు ఆదర్శవాదుల ప్రతినిధుల గురించి ప్రస్తావించారు. అందులో రాధాకృష్ణన్ ఒకరు. ఆ తరువాత 1921 లో సుప్రసిద్ధ అశుతోష్ ముఖర్జీ (వైస్ ఛాన్సలర్ - కలకత్తా విశ్వవిద్యాలయం) దేశంలోని అతిముఖ్య వేదాంత పీఠాన్ని అలంకరించవలసినదిగా ప్రొఫెసర్ రాధాకృష్ణన్‌ను ఆహ్వానించారు. కలకత్తా విశ్వవిద్యాలయంలో, మానసిక నైతిక శాస్త్రంలో 'ఐదు జార్జి చక్రవర్తి పీఠాన్ని స్వీకరించడం కంటె గొప్ప గౌరవమేమున్నదని, ఆయన ఆ ఆహ్వానాన్ని ఆమోదించారు. కలకత్తాలో మొత్తంగా 20 సంవత్సరాలు ఉన్న కాలంలో, అనేక విదేశ ఆహ్వానాలు స్వీకరించి పటుచోట్ల ఉపన్యాసాలు చేశారు. 1926 లో, ఆక్స్ ఫర్డ్ ఆస్టిన్ స్మారక ప్రసంగాలిచ్చారు. అదే సంవత్సరం ఆగష్టులో, చికాగో విశ్వవిద్యాలయంలో హాస్కెల్ స్మారక ప్రసంగాలు చేశారు. 1927 లో డాక్టర్ రాధాకృష్ణన్ భారతీయ తత్వశాస్త్రం రెండొవ సంపుటిని, 1928 లో 'మనకు అవసరమైన మతం', 1929 లో 'నాగరికత భవిష్యత్తు', 1930 లో 'ఐడియాలిస్టిక్ వ్యూ ఆఫ్ లైఫ్', 1938 లో 'ఈస్ట్ అండ్ వెస్ట్ ఇన్ రివిజియన్' అనే గ్రంథాలను ఆవిష్కరించారు.

భాషా పాండిత్యం:

పాశ్చాత్యులను సైతం అబ్బురపరిచే ఇంగ్లీషు భాషా పాండిత్యం గలిగిన రాధాకృష్ణన్, వీరి భాషా పాండిత్యం గురించి పెక్కు ఉదాహరణలు పేర్కొనవచ్చు. ఒకసారి డాక్టర్ రాధాకృష్ణన్ యునెస్కో సమావేశంలో పాల్గొనడంతో, ఆ సభలో ప్రసగించవలసిన ఫ్రెంచ్‌పండితుడు, డాక్టర్ రాధాకృష్ణన్ ప్రవాహతుల్యమైన ఉపన్యాసం విన్న తర్వాత, ఇక తను ఇంగ్లీషులో ప్రసంగించే ధైర్యం చాలక వారి మాతృభాషలోనే ఉపన్యసించారు. రాధాకృష్ణన్ 1931 నుండి 1936 వరకు ఆంధ్రవిశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్‌గా, ఉపన్యసించిన తన మొదటి ప్రసంగం తెలుగులో మాట్లాడుతూ, మేము ఆంధ్రులం, భారతదేశంలో సమర్థవంతమైన ఐక్యతా భావాన్ని పెంపొందించగల సామర్థ్యం ఉందంటే అది ఆంధ్రాలోనే ఉంటుందని నేను విశ్వసిస్తున్నాను. మా మహిళలు ఎక్కువ స్వేచ్ఛను కలిగి ఉన్నారు. మాతృభాష ప్రేమ మనందరినీ బందిస్తుంది, అని మాట్లాడటంలో గల ఉద్దేశ్యం ఆంధ్రాభిమానం, ఆయనకున్న ప్రాంతీయ అవధులను దాటి విశ్వవిద్యాలయాభివృద్ధికి, విస్తృత విశాల స్థాయిలో కృషి చేశారు.

మహాత్మాగాంధీపై అభిమానం:

మహాత్ముని 70వ జన్మదినోత్సవం సందర్భంగా, 1939 లో ప్రపంచంలోని ప్రముఖులైనవారు రాసిన వ్యాసాలను సంకలనపరిచి, రాధాకృష్ణన్ ఆ గ్రంథానికి, ఉపోద్ఘాతం రాసి ప్రచురించి మహాత్మునికి జన్మదిన కానుకగా సమర్పించారు. ఆ సంవత్సరమే కాశీవిశ్వవిద్యాలయానికి వైస్ ఛాన్సలర్‌గా నియమితులై, కాశీలో భారత సంస్కృతులకు సంబంధించి బోధన సాగించారు.

రాధాకృష్ణన్ ఖ్యాతి:

విశ్వవ్యాప్తమైన అనేక విద్యాసంస్థలు డాక్టర్ రాధాకృష్ణన్ ఉపన్యాసాలను పొందుపరచి విజ్ఞాన సంపన్నమైనాయి. 1946 లో అమెరికాలో వాట్‌మెన్ ఉపన్యాసమిచ్చారు. ప్రపంచ వైజ్ఞానిక సంస్థలో భారత ప్రతినిధి వర్గానికి, 1946 నుంచి 1950 వరకు నాయకత్వం వహించారు. 1948 లో ఆ సంస్థ ఉపాధ్యక్షులుగాను, 1949 లో దాని అధ్యక్షులుగాను ఆయన ఎన్నికయ్యారు. 1948 లో కాశీవిశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ పదవిని వదిలిపెట్టి, విశ్వవిద్యాలయ విద్యావ్యవహారాల కమీషన్ అధ్యక్ష పదవి బాధ్యతలను స్వీకరించారు. భారత దౌత్యరంగంలో డాక్టర్ రాధాకృష్ణన్ ఒక నూతన శకం సృష్టించారంటే అది అతిశయోక్తికాదు. 1949 లో మాస్కోలో భారత రాయబారిగా నియమితులై ఆయన ఆ పదవిలో 1952 వరకున్నారు. ఈ విధంగా అనేకమైన అత్యున్నత గౌరవ పదవులను ప్రతిభావంతంగా నిర్వహించి, పశ్చిమ దేశాలతో సంబంధ బాంధవ్యాల వారధిని ఏర్పాటు చేసిన మొదటి వ్యక్తిగా ఖ్యాతిని పొందారు సర్వేపల్లి.

అవార్డులు:

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు అనేకానేక ఉన్నత అవార్డులు లభించాయి. వాటిలో ముఖ్యమైనవి. 1954 - భారతరత్న అత్యున్నత పౌర పురస్కారం, 1989 - భారత దేశంలో వీరి పేరిట స్టాంపును విడుదల చేసారు. ప్రపంచ ప్రఖ్యాత విశ్వవిద్యాలయలైన ఆక్స్ ఫర్డ్, కేంబ్రిడ్జ్ మొదలైన వాటినుండి 100కు పైగా గౌరవపురస్కారాలు, డాక్టరేట్ల్ సంపాదించారు.

ఉపాధ్యాయదినోత్సవ సందర్భం:

రాధాకృష్ణన్ ఉపాధ్యాయవృత్తిఉన్నప్పుడు, విద్యార్థులకు పాఠాలు శ్రద్ధగా బోధించడమే కాకుండా వారిపై అపార ప్రేమాభిమానాలు చూపేవారు. వారు మైసూరు నుంచి కలకత్తాకు ప్రొఫెసర్‌గా బదిలీపై వెళ్ళేటప్పుడు విద్యార్థులు గుర్రపు బండిని పూలతో అలంకరించి తమ గురువును గుర్రపు బండిలో కూర్చొబెట్టి, రైల్వేస్టేషన్ వరకు విద్యార్థులే మోసుకొని తీసుకువెళ్ళడము గురువు అయిన రాధాకృష్ణన్‌గారిపై ఉన్న అభిమానం అవధులు దాటిన గురువుశిష్యుల అనుబంధముగా చూడవచ్చు. రాధాకృష్ణన్ రాష్ట్రపతిగా ఉన్నప్పుడు వారి శిష్యులు అభిమానులు పుట్టినరోజును ఘనంగా చేస్తాము అని కోరగా దానికి బదులు ఆ రోజును ఉపాధ్యాయదినోత్సవంగా చేయాలని కోరారట. 1962 - భారత ప్రభుత్వం వీరి పుట్టిన రోజు సెప్టెంబర్, 5న జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించి, ప్రతియేట ఉపాధ్యాయవృత్తిలోని ఉన్నత విలువలకు, గురుశిష్యుల సంబంధానికి నిదర్శనంగా, ఉపాధ్యాయలకు అంకితంచేస్తూ జరుపుకుంటున్న ఉత్సవం. అప్పటినుండి వారి పుట్టిన రోజును ఉపాధ్యాయదినోత్సవంగా జరుపుకోవడం ఆనవాయితిగా మారింది. ఆ తేదిని ఉపాధ్యాయలకు అంకితంచేస్తూ జరుపుకుంటున్న ఉత్సవం.

ముగింపుగా:

డాక్టర్ రాధాకృష్ణన్ మొట్టమొదటి ఉపరాష్ట్రపతిగా పదేళ్ళు, ఐదేళ్ళు రాష్ట్రపతిగా ఎంతో హుందాగా పనిచేసి, ఆ పదవులకే గౌరవం చేకూర్చిపెట్టారు. భారతదేశము అత్యంత క్లిష్టకాలములో (చైనా-పాకిస్తాన్‌తో యుద్ధసమయం) ప్రధానులకు మార్గనిర్దేశం చేసారు. ఆయన హిందుమత ప్రాముఖ్యాన్ని ప్రపంచానికి తెలియచెప్పిన భారతరత్న. అనారోగ్య కారణంగా ఢిల్లీ రిపబ్లిక్ పెరెడ్‌కు హాజరుకాలేకపోయినవారు వీరు ఒక్కరే. సర్వేపల్లి 1975 ఏప్రిల్, 17వ తేదిన తుది శ్వాస విడవడం భారత దేశానికి తీరని లోటని చెప్పవచ్చు.

-శారద శృంగేరి
9490 26 1119

ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 5: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు .ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ఎన్. ఎస్. ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ అంజయ్య ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక బృందం ని శాలువాతో సన్మానించారు .ఈ కార్యక్రమంలో కాలేజీ ఆఫీస్ ఇన్చార్జ్ ఉడుతల రాము, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విఘ్నేశ్వరుణ్ని దర్శించుకుని అన్నదానకార్యక్రమం ప్రారంభించిన సీనియర్, జూనియర్ సివిల్ జడ్జీలు

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 5: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలో మహాలక్ష్మి యూత్ ఆధ్వర్యంలో నవరాత్రుల ఉత్సాహాల భాగంగా సీనియర్ సివిల్ జడ్జి సంతు రవీందర్ మరియు జూనియర్ సివిల్ జడ్జ్ ప్రతీక్ సిహాగ్ పాల్గొన్నారు అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో భాగంగా సీనియర్ సివిల్ జడ్జ్ సంతు రవీందర్ మాట్లాడుతూ రేగుల రాజు కుమార్ న్యాయవాది తండ్రి జ్ఞాపకార్థంగా అన్నదాన కార్యక్రమం పెట్టడం జరిగింది వేములవాడ పట్టణ ప్రజలు అందరూ చల్లగా ఉండాలని ఆ దేవుని ఆశీర్వాదం అందరికీ కలగాలని కోరారు ఇందులో పాల్గొన్నవారు ఏపీపీ విక్రాంత్, ఏ జి పి గుడిసె సదానందం, అలాగే న్యాయవాదులు నేరెళ్ల తిరుమల గౌడ్ , నేదూరి అభిలాష్, బొడ్డు గంగరాజు, నాగుల సంపత్ కుమార్, జట్టి శేఖర్, బొజ్జ మహేందర్, పార్లపల్లి అంజయ్య ,పోత్తూరి అనిల్ కుమార్ పిట్టల మనోహర్ బొడ్డు ప్రశాంత్ కుమార్ , సుంకపాక నవీన్, భాను కృష్ణ, శశిధర్, మహాలక్ష్మి యూత్ మరియు ప్రజలు పాల్గొన్నారు

గ్రామ, పంచాయతీ కార్యాలయంలో ఆసరా పింఛన్లు గ్రామ సర్పంచ్ గారి చేతుల మీదుగా పంపిణీ

ములుగు జిల్లా ఈరోజు ,,అబ్బాపూర్ గ్రామ, పంచాయతీ కార్యాలయంలో ఆసరా పింఛన్లు గ్రామ సర్పంచ్ గారి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది సర్పంచ్ గారు మాట్లాడుతూ ఆసరా పింఛన్లు రానివారు కూడా అధైర్య పడకూడదు అన్ని సాంక్షన్ లు అందరికీ వచ్చే విధంగా కృషి చేస్తానని సర్పంచ్, గండి కల్పన గారు, తెలిపినారు ఈ కార్యక్రమంలో, పంచాయతీ కార్యదర్శి, ఎండి షుకూర్ ,గారు మాజీ ఎంపీటీసీ లు గండి కుమార్ గారు, ఆకుతోట చంద్రమౌళి గారు, జాగృతి నాయకులు , మోడం శివ శంకర్ గారు, గ్రామస్తులు లబ్ధిదారులు గ్రామ సిబ్బంది పాల్గొన్నారు

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

ఖమ్మం, సెప్టెంబర్ 5:(నేటినిజం ప్రతినిధి): డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని జరుపుకునే ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. సోమవారం ఖమ్మం అర్బన్ పరిధిలోని మల్లెమడుగు ప్రాథమిక పాఠశాల మరియు, జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్య సాధన సొసైటీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జి. వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. అనంతరం వెంకటేశ్వరరావు సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. లక్ష్య సాధన సొసైటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు శాలువా కప్పి సన్మానం చేశారు. పిల్లలకు పెన్నులు, మిఠాయిలు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లక్ష సాధన సొసైటీ అసోసియేషన్ అధ్యక్షులు జి. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయుడిగా, రాష్ట్రపతిగా దేశానికి ఎనలేని కీర్తిని తీసుకొచ్చారని కొనియాడారు. ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ రాష్ట్రపతిగా ఎదిగి ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారన్నారు. సమాజ శ్రేయస్సు ప్రధాత ఉపాధ్యాయుడైనని అన్నారు. అంతేకాదు నవభారత నిర్మాణంలో ఉపాధ్యాయుని పాత్ర ఎనాలేనిదని అన్నారు. చాలామంది ఉపాధ్యాయులు ఆదర్శవంతంగా పనిచేస్తున్నారని అన్నారు. అందుకే సమాజం దేశం అభివృద్ధి బాటలో నడుస్తుందని అన్నారు. అదేవిధంగా లక్ష్య సాధన వెల్ఫేర్ అసోసియేషన్ మీకు ఎల్లప్పుడూ అన్ని విధాలుగా సహాయపడుతుందని తెలియజేశారు. ప్రతిభ గల పేద విద్యార్థులకు సహాయం అందిస్తామన్నారు. అనాధ పిల్లలకు చేయూతని ఇస్తామన్నారు. వృద్ధులకు సహకారం అందిస్తామన్నారు. బాలింతలకు వైద్య సహాయం అందిస్తామన్నారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు వైద్య శిబిరాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, లక్ష్య సాధన వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు బండి కుమార్, చరిత, సమత, భవాని, జగన్, పుల్లూరు నాగయ్య, బొగ్గు బాబురావు, నాగభూషణం, వీరబాబు, గోపి, తదితరులు పాల్గొన్నారు

జాతీయ స్థాయి కరాటే పోటీల్లో శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థుల హవా

-మెడల్స్ సాధించిన విద్యార్థులకు అభినందనలు

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 5: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్ కు చెందిన విద్యార్థులు జాతీయ స్థాయి కరాటే పోటీలలో గోల్డ్ సిల్వర్ , బ్రాంజ్ మెడల్ సాధించిన 3గురు విద్యార్థుల లకు శ్రీ చైతన్య స్కూల్లో ప్రిన్సిపల్ సుదేశ్ కుమారి మెడల్స్ సర్టిఫికెట్ ప్రదానంచేసి బొకే అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ శ్రీ చైతన్యలో మూడో తరగతి చదువుతున్న సూర్య జయ్ చందర్ , (గోల్డ్) ఎస్ .ఆర్యనధన్ (సిల్వర్), 6 వ తరగతి చదువుతున్న ఎస్. అర్జున్ (బ్రాంజ్) మెడల్స్ సాధించారు వీరు కరీంనగర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో 2,3,4 జరిగిన అటల్ బిహారీ వాజ్‌పేయి మెమోరియల్ కవ్ జాతీయస్థాయి స్థాయి కరాటే పోటీల్లో పలు మెడల్స్ హైకోర్టు జస్టిస్ ఇ వి.వేణుగోపాల్ ,జాతీయ ప్రధాన కార్యదర్శి రజినీష్ చౌదరి చేతుల మీదుగా అందుకున్నారు, విజయం సాధించడం పట్ల శ్రీ చైతన్య స్కూల్ చైర్మెన్ శ్రీధర్, డైరక్టర్ శ్రీవిద్య ,జిఎల్ ఆర్ లక్ష్మణ్ రావు ,రిజనల్ ఇన్చార్జి ముద్రకోల రాజు ,ప్రిన్సిపాల్ సుదేష్ కుమారి, డి న్ శేఖర్, ట్రై మరి ఇన్చార్జ్ సౌజన,పీపీటీ ఇన్చార్జ్ మమత ఏ ఓసుధీర్ అభినందించారు .తమ స్కూల్ చెందిన విద్యార్థులుకరాటే పోటీలలో రాణించడం శుభపరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విజేతల తల్లిదండ్రులు పాల్గొన్నారు

రేపటి నుంచి సింహాచలం అప్పన్న పవిత్రోత్సవాలు.. విశేష హోమాలు

అమరావతి, సెప్టెంబర్ 5: సింహాచలం వరాహాలక్ష్మీనృ సింహ స్వామి ఆలయంలో సోమవారం నుంచి అత్యంత వైభవంగా పవిత్రోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఏటా సాంప్రదాయబద్ధంగా నిర్వహించే ఈ ఉత్సవాలను ఈ ఏడాది కూడా ఆలయ ఇవో డి.భ్రమరాంబ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు.

సోమవారం సాయం త్రం 7 గంటలకు మృత్యంగ్రహణం, అంకురార్పణ, హోమాలు నిర్వహిస్తారు. 6న విశేష హోమాలు, పారాయణలు జరుపుతారు.

అదే రోజు రాత్రికి అధివాసములు పారాయణలు నిర్వహిస్తారు. 7న విశేష హోమాలు, పారాయణలు, రాత్రికి పవిత్రాలు సమర్పణ గావిస్తారు. 8వ తేదీన విశేష హోమాలు, పారాయణలు జరిపి రాత్రికి పూర్ణాహుతి, పవిత్ర విసర్జన, రథబలి కార్యక్రమాలు జరుపుతారు. 9న ఉదయం ఏకాంత స్నపనంతో పవిత్రోత్స వాలు ముగుస్తాయి. ఈ సందర్భంగా ఈనెల 5 నుంచి 9 వరకు సింహాద్రి నాధుడి అన్ని ఆర్జిత సేవలు, నిత్యక ళ్యాణం రద్దు చేయడం జరిగిందని ఆలయ వర్గాలు తెలిపాయి. అంతేకాకుండా ప్రతీ రోజు రాత్రి 7 తరువాత స్వామి దర్శనాలు భక్తులకు లభించవని ఆలయ ఇవో భ్రమరాంబ తెలియజేశారు.

సివిల్ సర్వీసెస్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ప్రవేశ పరీక్ష కొరకు ఉచిత భోజన వసతులతో కోచింగ

హైదరాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల స్టడీ సర్కిల్ ద్వారా UPSC (CSAT-2023) నిర్వహించే సివిల్ సర్వీసెస్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ప్రవేశ పరీక్ష కొరకు ఉచిత భోజన వసతులతో కోచింగు ఇవ్వనున్నదని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి విజయలక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల జిల్లాకు చెందిన ఎస్సి, ఎస్టీ, బి.సి. మైనారిటీ అభ్యర్థులు www.tsstudycircle.co.in వెబ్ సైట్ నందు నోటిఫికేషన్ తదితర వివరాలు తెలుసుకొని ఈ నెల 7 లోగా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవలసిందిగా ఆమె సూచించారు. శిక్షణకు అభ్యర్థులను ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపిక చేసుకుంటారని, ఇట్టి ప్రవేశ పరీక్ష ఈ నెల 18 న హైదరాబాద్, వరంగల్, నిజామాబాదు జిల్లా కకేంద్రాలలో ఎంపిక చేయబడ్డ కళాశాలలందు నిర్వహింపబడుతుందని విజయలక్ష్మి పేర్కొన్నారు. ఎంపిక కాబడిన వారికీ 8 మాసాల పాటు శిక్షణ ఇవ్వబడుతుంది, ఇట్టి శిక్షణా కాలంలో అనిభావం కలిగి నిపుణులైన ఫ్యాకల్టీ తో సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ మరియు మెయిన్స్ కొరకు శిక్షణ తో పాటు పుస్తకాలు ఇవ్వబడునని ఆమె తెలిపారు. ఇట్టి ఎంపికలో ఎస్సీలకు 75 శాతం, ఎస్టీలకు 10 శాతం, బి.సి.లకు 15 శాతం కేటాయించబడినవని ఆమె తెలిపారు. అందులో మహిళలకు 35 శాతం, దివ్యాంగులకు 5 శాతం రిజర్వేషన్ వర్తిస్తుందని ఆమె పేర్కొన్నారు.

ఇండియా కిడ్స్ ఫ్యాషన్ వీక్

హైదరాబాద్, సెప్టెంబర్ 5: 9వ ఎడిషన్ ఆఫ్ ఇండియా కిడ్స్ ఫ్యాషన్ వీక్ (ఎఐఈచి) సెప్టెంబర్ 4, 2022, ఆదివారం ఇక్కడ ఊఎఅఅ నోవాటెల్ హోటల్‌లో నిర్వహించబడింది. ఫ్యాషన్ వీక్‌ను క్రాఫ్ట్‌వరల్డ్ ఈవెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహించింది మరియు భారతదేశం మరియు దుబాయ్‌లోని వివిధ దిగ్గజ కిడ్స్ వేర్ బ్రాండ్‌లు హాజరయ్యారు. అనేక మంది ఫ్యాషన్-పరిశ్రమ నిపుణులతో పాటు, హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ డిజైనర్ లు ఈ ఫ్యాషన్ వీక్ లో పాల్గొన్నారు. ఉన్నత శిక్షణ పొందిన కళాకారులు మరియు హస్తకళాకారులు వారి దుస్తులను రూపొందించారు, ఇందులో విస్తృతమైన ఎంబ్రాయిడరీ మరియు చేతితో చిత్రించిన నమూనాలు ఉన్నాయి. వారి అద్భుతమైన పిల్లల దుస్తులు నిజంగా ఆకర్షణీయంగా ఉన్నాయి.

మై పిక్టోరియల్ స్పేస్- శ్రీ సుమంతో చౌదరిచే సోలో ఎగ్జిబిషన్

హైదరాబాద్, సెప్టెంబర్ 5: మై పిక్టోరియల్ స్పేస్, సుమంతో చౌదరి సోలో ఎగ్జిబిషన్ 3 సెప్టెంబర్ 2022న ప్రారంభించబడింది మరియు ఈ ప్రదర్శన 10 సెప్టెంబర్ 2022 వరకు, చిత్రమయి స్టేట్ ఆర్ట్ గ్యాలరీ, కావూరి హిల్స్, జూబ్లీహిల్స్, హైదరాబాద్‌లో ఉదయం 11 నుండి సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతుంది. ఈ ఎగ్జిబిషన్‌కు ఇన్నోవర్స్ ఆర్ట్ గ్యాలరీ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ - పి. అమరేష్ కుమార్ క్యురేటర్‌గా వ్యవహరించారు. పశ్చిమ బెంగాల్‌లో పుట్టి పెరిగిన సుమంతో, శాంతినికేతన్‌లో తన ఃఈం పూర్తి చేసాడు మరియు అతను హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో మాస్టర్స్ డిగ్రీకి వచ్చినప్పుడు అతనికి నచ్చిన తదుపరి నగరం హైదరాబ